మహబూబ్‌నగర్
వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# చెరువును తలపిస్తున్న కందనూలు ప్రధాన రహదారులు..

## భారీ వర్షాల కారణంగా వాహనదారులకు తప్పనితిప్పలు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 26 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ఆదివారం సాయంత్రం ఉరుములు మెరుపులతో భారీ వర్షం కురవడంతో ప్రధాన రహదారులు ఒక చెరువులు తలపిస్తున్నాయి. ప్రధాన రహదారులపై ఎటు చూసిన మోకాళ్ల లోతు నీళ్లు చేరడంతో కొన్ని వాహనాలు నీటిలో చిక్కుకొని మురాయించాయి. వర్షం నీరు తోడుగా డ్రైనేజీ నీరు కూడా చేరడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. చిన్న పాటి వర్షానికి కూడా డ్రైనేజీలు ఉప్పొంగడంతో స్థానికులు పలుమార్లు డ్రైనేజీ విషయాలపై మున్సిపాలిటి సిబ్బందికి ఫిర్యాదు చేసిన శాశ్వత పరిష్కారాలు చేయకుండా నామమాత్రపు పనులు చేసి చేతులు దులపుకుంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని నల్లవెల్లి రోడ్డు అంబేద్కర్ చౌరస్తా, 9 జంక్షన్ చౌరస్తా దగ్గర ప్రధాన రహదారి ఒక చెరువుల తలపిస్తోంది. ముందే వర్షాకాలం కావడంతో చిన్నపాటి వర్షాలకు డ్రైనేజీలు ఉప్పొంగడం జరుగుతుందని, ఇప్పటికైన మున్సిపాలిటి అధికారులు చొరవ తీసుకొని డ్రైనేజీ నీరు రోడ్డుపై పారకుండా శాశ్వత పరిష్కారం తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.


రోడ్డుపై పారుతున్న వరద నీరు

## ఈ సారుకు బదిలీ రూల్స్..

# వర్తించవా..?

- 15ఏండ్లుగా కుర్చీ వదల్లేదు..
- డిప్యూటేషన్ పేరుతో ఏళ్ల తరబడి ఒకేచోట విధులా ?
- ఇంటి ముందే హాస్పిటల్ ఇక అంత అతని కనుసన్నల్లోనే.. అనే చర్చ
- క్రమంగా డ్యూటీ చేసే ఉద్యోగులు ఆడిందే ఆట.. పాడిందే పాట..

అన్నట్లు,రోగులు,గ్రామస్తుల ఆరోపణలు



మానవపాడులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం


**అలంపూర్, మే 26 ప్రభాతవార్త:** సాధారణంగా ఏ ప్రభుత్వ శాఖలో అయిన విధులు నిర్వహించే ఉద్యోగులకు బదిలీ ప్రక్రియ అనేది సర్వసాధారణం. అయితే ఉద్యోగులు తమ విధులను పారదర్శకంగా నిర్వర్తించాలంటే బదిలీ ప్రక్రియ అనేది తప్పనిసరి. ఒకవేళ సిబ్బంది కొరత ఏర్పడిందంటే అక్కడున్న పరిస్థితులను బట్టి కొంతకాలం డ్యూటీ చేయవచ్చేమో. కానీ ఒక ఉద్యోగి మాత్రం రెండేళ్లు కాదు ఐదు ఏళ్లు కాదు ఏకంగా 15ఏళ్లు పై బడి ఎలాంటి బదిలీలు లేకుండా




ఒకే చోట ఉద్యోగ విధులు నిర్వహిస్తున్నారు. అయితే సాధారణంగా బదిలీ నియమనిబంధనల ప్రకారం ఆయా శాఖల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు ఇన్ని సంవత్సరాలు ఇక్కడ డ్యూటీ చేయాలని ఉంటుంది. కానీ ఒకే చోట అంతకంటే ఎక్కువ సంవత్సరాలు విధులు నిర్వహిస్తే ఆ ప్రాంతంలో ఉన్న వారితో పరిచయాలు ఏర్పడతాయి. తద్వారా అక్కడ అవినీతి, అక్రమాలకు చోటు కల్పించే ఆస్కారం ఉంటుందని అదే విధంగా సంబంధిత ఉద్యోగి విధులకు సక్రమంగా హాజరు కాకపోయినా అడిగే నాథుడు ఉండడు అనే ప్రశ్నలు పలువురి మదిలో మొదలవుతున్నాయి. అలాంటి వాటికి చెక్ పెడుతూ ప్రాంతాన్ని బట్టి పరిస్థితులను బట్టి ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీ అనేది తప్పనిసరిగా ఉంటుంది. అయితే అందుకు భిన్నంగా జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న ఒక ఉద్యోగికి మాత్రం బదిలీ రూల్స్ వర్తించవు. ఎందుకంటే ఆయన దాదాపుగా 15 ఏళ్లు దాటిని ఒకే చోట విధులు నిర్వహిస్తున్నారు. అదే ఉదాహరణ ఓ వ్యక్తి ఏళ్ల తరబడి ఒకే చోటు ఉద్యోగం చేయడం ఏమిటని గ్రామస్తులతో పాటు పలువురు చర్చించుకుంటున్నారు. అయితే - మిగతా2లో..

## కోటి ఆశలతో

# ఎదురుచూపులు..!



- రుణమాఫీపై సర్కార్ ముందడుగు
- ఆగస్టు 15లోపు చేస్తామని ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డి
- వివరాలు సిద్ధం చేస్తున్న సహకార బ్యాంక్ అధికారులు
- ఖరారు కాని కటాఫ్ తేదీ

**ఉమ్మడి జిల్లాలో రుణంపొందిన రైతుల వివరాలు**

| జిల్లా | రైతులు | రుణం(రూ.కోట్లు) |
|---|---|---|
| మహబూబ్‌నగర్ | 1,23,102 | 735.82 |
| నాగర్‌కర్నూల్ | 1,47,500 | 935.40 |
| జోగులాంబ | 95,155 | 367.72 |
| నారాయణపేట | 94,359 | 357.52 |
| వనపర్తి | 88,948 | 340.20 |



**మహబూబ్‌నగర్ బ్యూరో, మే26, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు రూ.2లక్షల రుణమాఫీ ఎప్పుడు చేస్తారా అంటూ ఎదురుచూస్తున్న రైతన్నలకు సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. ఆగస్టు 15లోగా ఏకకాలంలో రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడంతో రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సుమారు ఐదున్నర లక్షల మంది రైతులకు చెందిన రూ.2730కోట్లకు పైగా రుణాలు మాఫీ కానున్నాయి. అయితే 2019ఏప్రిల్ నుంచి 2023 డిసెంబర్ 10వరకు రాష్ట్ర ప్రభుత్వం వివరాలు కోరినట్లు తెలిసింది. అయితే కటాఫ్ తేదీలో ఇంకా క్లారిటీ రాకపోవడంతో ఏ తేదీ వరకు పరిగణలోకి తీసుకోవాలనే విషయంపై సందిగ్ధం నెలకొన్నది.

ఉమ్మడి జిల్లాలో చాలా వరకు సన్న, చిన్నకారు రైతులు ఉన్నారు. శాసనసభ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ ఎప్పుడు చేస్తారా అంటూ రైతులు ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని తెలిపిన విషయం తెలిసిందే. ఈమేరకు రైతులంతా రుణమాఫీ అయితే ఆర్థికంగా ఇబ్బందులు తప్పుతాయని వేచి చూస్తున్నారు. రుణమాఫీ చేస్తామని చెప్పడంతో రైతులు బ్యాంకుల్లో తీసుకున్న రుణాలను రెన్యువల్ చేయకుండా ఉండిపోయారు. అయితే చాలా మంది రైతులవి లక్ష వరకు మాత్రమే రుణాలు ఉన్నాయి. తెలంగాణ రాష్ట్ర సహకారం బ్యాంక్ అధికారులు ఆదేశాల మేరకు రుణమాఫీపై కసరత్తు ప్రారంభించారు. మొత్తం ఎంత మంది రైతులు ఉన్నారు. రుణాలు ఎంత మంది ఎంత తీసుకున్నారు, వాటికి సంబంధించి వడ్డీ ఎంత అయ్యింది అరే పూర్తి వివరాలు సేకరించే పనిలో పడ్డారు.

**రుణమాఫీపై చర్చ..**

సీఎం రేవంత్‌రెడ్డి డిసెబర్ 9న రుణమాఫీ చేస్తామని ఎన్నికల ముందు ప్రకటించడంతో ప్రతిపక్షాలకు సర్కారుపై దుమ్మెత్తిపోయడానికి ఒక ఆయుధంగా మారింది. ఈక్రమంలో పార్లమెంట్ ఎన్నికల్లోనూ రుణమాఫీ చేయలేదంటే గ్రామాల్లో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. ముఖ్యంగా బీఆర్ఎస్, బీజేపీ నాయకులు రాజకీయంగా వాడుకున్నారు. లోక్ సభ ఎన్నికల సందర్భంగా ఉమ్మడి జిల్లాలో నిర్వహించిన సభల్లో సీఎం రేవంత్‌రెడ్డి కూడా జిల్లా ప్రజలకు హామీ ఇస్తూ ఆగస్టు 15లోగా రుణమాఫీ ఏకకాలంలో చేస్తామని పునరుద్ఘాటించారు. దీంతో పాలమూరు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బ్యాంకర్లతో చర్చించిన అనంతరమే సాధ్య అసాధ్యాలపై చర్చించి తేదీ ప్రకటించినట్లు వ్యవసాయ శాఖ మంత్రి, సీఎస్ శాంతికుమారి సైతం ఆ విషయాన్ని మీడియాకు వెల్లడించారు.

**గతంలో విడుతలుగా..**

గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో 2018ఎన్నికల్లోనూ రైతులకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చింది. అయితే ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ విడుతలుగా రుణమాఫీ చేస్తూ వచ్చింది. అయితే రూ.99వేలలోపు వారికి రుణమాఫీ వర్తింపజేయడంతోపాటు వారికి కొత్త రుణాలు కూడా మంజూరు చేశారు. దీంతో ఒకటే ఆర్థిక సంవత్సరంలో రెండు సార్లు రుణమాఫీ వచ్చినట్లు అవుతుంది. ఇదిలా ఉండగా రుణమాఫీ వారికి వర్తింపజేస్తారా లేదా అనే విషయం ఇంకా తేలాల్సి ఉన్నది. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని 5.49లక్షల మంది రైతులు రుణాలు పొందారు. రుణమాఫీ కింద మొత్తంగా రూ.2737కోట్ల వరకు మాఫీ కానున్నాయి. అయితే కటాఫ్ తేదీల్లో ఇంకా స్పష్టత రాకపోవడంతో అధికారులు లెక్కలు సిద్ధం చేస్తున్నారు.

**రుణమాఫీకి ప్రత్యేక కార్పొరేషన్**

రైతుల రుణమాఫీకి సంబంధించి ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసే ఆలోచన చేస్తున్నది. కార్పొరేషన్ ఏర్పాటు చేసి దానికి రైతుల అప్పులను బదలాయించేందుకు ప్రణాళికలు రచిస్తున్నది. రాష్ట్ర ఖజానాకు వివిధ రూపాల్లో ప్రతి నెలా వచ్చే ఆదాయంలో కొంత మొత్తాన్ని కార్పొరేషన్‌కు జమచేసి బ్యాంకులకు చెల్లించాలన్నది ప్రతిపాదన చేసినట్లు సమాచారం. కార్పొరేషన్ ద్వారా అవకాశం లేకున్నా ఇతర మార్గాల ద్వారా రుణమాఫీ చేసేందుకు కృతనిశ్చయంతో సర్కార్ ఉన్నట్లు తెలుస్తున్నది. వివిధ ఆదాయ మార్గాఆల ద్వారా ఖజానానుమ పెంచుకునే ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం.

# నాగర్‌కర్నూల్ జిల్లాలో తీవ్ర విషాదం...

## - ప్రహరీగోడ కూలి నలుగురు కార్మికులు మృతి...




మృతి చెందిన బెల్లె మల్లేష్ ,బెల్లె అనూష ,సల్వాజీ చెన్నమ్మ


**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 26 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. ఆదివారం సాయంత్రం ఆకారణంగా కురిసిన వర్షానికి రేకుల షెడ్డు కూలి నలుగురు మృతి చెందడంతో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన తాడూర్ మండలం ఇంద్రకల్ గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... నాగర్‌కర్నూల్ జిల్లా తాడూర్ మండల కేంద్ర శివారులో అయ్యప్పస్వామి దేవాలయం సమీపంలో బెల్లె మల్లేష్ వ్యవసాయ పొలంలో డైరీ షెడ్డును నిర్మిస్తున్నారు. ఈ క్రమంలో సాయంత్రం భారీగా ఈదురు గాలులతో కూడిన వర్షం రావడంతో గాలికి రేకులు ఎగిరి పడటంతో నిర్మాణంలో ఉన్న గోడ కూలింది. వర్షం వస్తున్న తరుణంలో ఆ గోడ చాటుకు నిలబడి ఉన్న 8 మందిలో నలుగురు అక్కడికక్కడే మృతి చెందాడు. తాడూర్ మండల కేంద్రానికి చెందిన షెడ్డు యజమాని రైతు బెల్లె మల్లేష్ (38), ఆయన కుమార్తె బెల్లె అనూష (10), పెద్దకొత్తపల్లి మండలం ముష్టిపల్లి గ్రామానికి చెందిన కూలీలు సల్వాజీ రాములు (35) అతని భార్య సల్వాజి చెన్నమ్మ (34)అక్కడికక్కడే మృతి చెందారు. బెల్లె రాజు (14), బిల్లె మల్లేష్ భార్య పార్వతమ్మ, మేస్త్రీలు చిన్న నాగులు, కుర్మయ్యలు తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో చిన్న నాగులు పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌కుత రలించారు. తీవ్రంగా గాయపడిన మరో ముగ్గురిని నాగర్‌కర్నూల్ జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈదురు గాలులకు గోడ కూలి నలుగురు మృతి చెందడంతో గ్రామంలో తీవ్ర విషాధచాయలు అలుముకున్నాయి.


మృతి చెందిన సల్వాజీ రాములు (35)

# కొత్త క్రిమినల్ చట్టాలపై పోలీసు సిబ్బంది అవగాహన..

## వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి

**వనపర్తి ప్రతినిధి మే 26 ప్రభాతవార్త:** కొత్త క్రిమినల్ చట్టాలు దేశంలో నేర న్యాయ వ్యవస్థను పూర్తిగా మార్చేందుకు తీసుకోనున్న చర్యలలో భాగంగా కొత్తగా రూపొందించిన మూడు చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత భారతీయ సాక్ష్యా అధినియం 2023 ఈ మూడు చట్టాలు రానున్న జూలై 1, 2024 నుండి అమలులోకి రానున్నాయి. అందువలన వనపర్తి జిల్లాలోని ఉన్న పోలీసు సిబ్బందికి అందరూ కొత్త చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని వారం రోజుల పాటు శిక్షణ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ ప్రారంభించారు. జిల్లా ఎస్పీ రక్షిత కేమూర్తి మాట్లాడుతూ హోం వ్యవహారాల మంత్రిత్వ శాక ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం, ఈ మూడు చట్టాలు భారత శిక్షా స్మృతి ఐపిఎస్, 1860 క్రిమినల్ ప్రొసిజర్ కోడ్ 1973 ఇండియన్ ఎవిడెన్స్ యాక్టు, 1872 లను రిప్లేస్ చేయనున్నాయి. ఈ మూడు కొత్త క్రిమినల్ చట్టాలలో సమకాలీన కాలం మరియు వాడుకలో ఉన్న సాంకేతికతలను అనుగుణంగా అనేక కొత్త నిబంధనలు చేర్చడం జరిగింది. ఈ మూడు కొత్త చట్టాలు నేరస్థులకు శిక్ష వేయడం కంటే బాధితులకు న్యాయం అందించడం పైనే దృష్టి పెడతాయి. సత్వర న్యాయం అందించడం, న్యాయవ్యవస్థ మరియు న్యాయస్థాన నిర్వహణ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం ద్వారా అందరికి న్యాయం అందించడం పై దృష్టి సారించనున్నాయి. ఈ మూడు కొత్త చట్టాలకు డిసెంబర్ 21 , 2023 న పార్లమెంటు ఆమోదం లభించింది. అలాగే గౌరవనీయులైన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము డిసెంబర్ 25,2023 న సమ్మతిని ఇవ్వడం జరిగింది. బాధిత వ్యక్తుల హక్కులను పరిరక్షించడం, నేరాల విచారణ విచారణను సమర్ధవంతంగా నిర్వహించడానికి అనుగుణంగా కొత్త క్రిమినల్ చట్టాలకు చాలా అవసరమైన మెరుగులు దిద్దడం జరిగిందని ఎస్పీ ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు. క్రిమినల్ చట్టాలు మారుతున్న కాలానికి, అవసరాలకు అనుగుణంగా నవీకరించబడ్డాయని అన్నారు. కొత్త చట్టాలలో పేర్కొన్న కమ్యూనిటీ సర్వీస్ శిక్షలు మనకు ఇంతకు ముందు పూర్తిగా తెలియనివి కొత్త చట్టాల వర్తింపు నేరాలు దానికి సంబంధించిన కేసులతో వ్యవహరిస్తున్నాప్పుడు వాటిని ఎలా గ్రహించాలనే దానిపై పోలీసు శాఖకు చెందిన డీఎస్పీ నుండి కానిస్టేబుల్ అధికారులకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఎస్సై వెంకటస్వామి ఏఎస్ఐ భాష శిక్షణ ఇవ్వనున్నారు.


అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రక్షిత

## పిడుగు పడి పాడి ఆవు మృతి...

- రైతుకు గాయాలు


మృతి చెందిన పాడి ఆవు

**వెల్దండ, మే 26 ప్రభాతవార్త:** మండలంలోని చౌదర్‌పల్లి గ్రామంలో రమేష్‌రెడ్డి నివాసంలో ఒగ్గ బాలకిష్టయ్యకు చెందిన పాడి ఆవు మీద పిడుగు పడటంతో పాడి ఆవు అక్కడికక్కడే మృతి చెందాయి. దీంతో ప్రక్కనున్న రైతు రమేష్‌రెడ్డికి గాయాలయ్యాయి. చెట్టు క్రింద ఆవును కట్టివేయడంతో పిడుగు చెట్టు మీద పడటంతో కొమ్ములు పూర్తిగా చిలిపోయాయి. అదే విధంగా మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని కొట్ర చౌరస్తా వద్ద చెట్లు విరిగి పడి వాహనాలకు, రాకపోకలకు ఇబ్బందులు తలెత్తాయి. పోలీసులు అక్కడికి చేరుకొని చెట్ల కొమ్మలను తొలగించి ట్రాఫిక్‌ను క్లీయర్ చేశారు. అదే విధంగా కొట్ర గ్రామానికి వెళ్లే రోడ్డులో చెట్లు విరిగిపడటంతో గ్రామస్తులు కొమ్మను తొలగించారు. విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి.

## చౌడేశ్వరీ మాతా ఆశీస్సులు అందరికీ ఉండాలి

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- ఆలయంలో ప్రత్యేక పూజలు


పూజ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే యెన్నం

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 26, ప్రభాతవార్త :** చౌడేశ్వరీ మాతా ఆశీస్సులు అందరిపై ఉండాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అమ్మవారిని - మిగతా2లో..

## భూత్పూర్‌లో ఈదురుగాలులు..

# జోరువాన..!!

- విరిగిన మునిరంగస్వామి ధ్వజస్తంభం ..
- ఆలయానికి చేరుకున్న పలువురు ప్రముఖులు..



ఈదురుగాలులు,జోరువానకు మునిరంగస్వామి ఆలయ ధ్వజస్తంభం విరిగిపడిన దృశ్యం

భూత్పూర్, మే 26, ప్రభాతవార్త : తీవ్రమైన ఎండతో సతమతమైన జనానికి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో భూత్పూర్‌లో ఆదివారం మధ్యాహ్నం ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. పెద్దఎత్తున ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన జోరువాన కురిసింది. బలమైన ఈదురుగాలులకు పట్టణ కేంద్రంలోని శ్రీమునిరంగ స్వామి ఆలయ ప్రాంగణంలోని ధ్వజస్తంభం విరిగి నేలకొరిగింది. విషయం తెల్సుకున్న పలువురు స్థానిక నేతలు హుటా హుటిన ఆలయానికి చేరుకుని ధ్వజస్తంభం విరిగిపోయిన దృశ్యాన్ని పరిశీలించారు. ఆలయం వద్దకు చేరుకున్న వారిలో ఆలయ కమిటీ మాజీ చైర్మన్ సత్తూర్ నారాయణగౌడ్, నాల్గొ కౌన్సిలర్ నాగమ్మతో పాటు నాయకులు గడ్డం యాదయ్య, గడ్డం ప్రేమ్‌కుమార్, గడ్డం రాములు, వడ్ల బ్రహ్మయ్య, మండి ఆటో వెంకటయ్య, మండి చంద్రయ్యతో పాటు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్ నాయకులు బోరింగ్ నర్సింహులు, గడ్డం శ్రీనివాసులు, గడ్డం ఖాదర్, బజార్ పరుశురాం, వంకగాళ్ల మునయ్య, గడ్డం నర్సింహులు, గడ్డం మునయ్య, శ్రీకాంత్ తదితరులున్నారు.

**కొత్తమొల్గరలో విరిగిన చెట్లు :**


కొత్తమొల్గర వద్ద రోడ్డుపై విరిగిపడిన చెట్లు

గాలివాన, ఈదరుగాలులకు భూత్పూర్-శ్రీశైలం రోడ్డులో కొత్తమొల్గర వద్ద రోడ్డుపై చెట్లు విరిగి నేలకొరిగాయి. దీంతో వచ్చిపోయే వాహనాలకు కొంత అంతరాయం కల్గింది. ముందు జాగ్రత్త చర్యగా విద్యుత్ సరఫరాను కొన్ని గంటలపాటు నిలిపివేశారు. మొత్తం మీద అదివారం మధ్యాహ్నం వరకు తీవ్ర ఎండతో ఉక్కబోసి అతలాకుతలం చేసిన భానుడి ప్రతాపం వరుణుడు ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన జోరువానను కురిపించడందో ఒక్కసారిగా వాతావరణం చల్లబడిందనే చెప్పాలి.

## మున్నూరు కాపు విశ్రాంత ఉద్యోగుల కమిటీ ఎన్నిక



ఎన్నికైన నూతన కమిటీ సభ్యులను సన్మానిస్తున్న ఉద్యోగులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే26,ప్రభాతవార్త:** మున్నూరు కాపు విశ్రాంత ఉద్యోగుల సంఘం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. మహ బూబ్‌నగర్ జిల్లాకేంద్రంలోని టీఎన్‌జీవో భవన్‌లో ఏర్పాటు చేసిన సమావే శంలో రాష్ట్ర ఉద్యోగుల సంగం అధ్య క్షుడు బాల శ్రీనివాస్ పటేల్, ఉపాధ్య క్షుడు సమీర్ కుమార్ పటేల్, గౌరవాధ్యక్షుడు టీఎన్‌జీవో రాష్ట్ర అధ్యక్షుడు ఎనుముల సత్యానారాయణ పటేల్, రాష్ట్ర బాధ్యులు ఎనుములరాజు పటేల్, ఆకుల వెంకట్రావ్ పటేల్, శ్రీపతిబాబురావు ఆధ్వర్యంలోనూతన కమి టీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దుంకుడు శ్రీనివాస్, గౌరవాధ్యక్షుడు బుక్క స్వామి,ప్రధాన కార్యదర్శి కొరమోని శ్రీనివాస్, కోశాధికారిగా కొత్తపల్లి సత్య నారాయణ, ప్రచార కార్యదర్శిగా పాశం గోపాల్ ఎన్నుకున్నారు.



దుంకుడు శ్రీనివాస్



కొరమోని శ్రీనివాసులు

## అకాల వర్షానికి తుఫాన్ డ్రైవర్ మృతి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 26 ప్రభాతవార్త:** అకాల వర్షం కారణంగా తుఫాన్ డ్రైవర్ మృతి చెందిన సంఘటన నాగర్‌కర్నూల్ మున్సిపాలిటి పరిధిలోని మంతి చౌరస్తాలో సంఘటన చోటు చేసుకుంది. నాగర్‌కర్నూల్ ఎస్‌ఐ గోవర్ధన్ తెలిపిన వివరాల మేరకు వికరాబాద్ జిల్లాకు చెందిన వేణు (38) తుఫాన్ కిరాయి మీద శ్రీశైలం దైవ దర్శానానికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో ఆదివారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో ఈదురు గాలులతో కురిసిన అకాల వర్షానికి రేకుల షెడ్డుపై ఉన్న సిమెంట్ రాయి పేల్లలు ఎగిరి తుఫాన్ అద్దంపైపడటంతో డ్రైవింగ్ చేస్తున్న వేణుకు అద్దపు పెంకులు గుచ్చుకోవడంతో ప్రాణాప్రాయ స్థితిలో ఉన్న డ్రైవర్లు జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో మృతి చెందాడు.

## ఈ సారుకు బదిలీ రూల్స్ వర్తించవా..?

మొదటి పేజీ తరువాయి భాగం..

ఆ ఉద్యోగిని ఎవరన్న నీకు బదిలీలు ఉండవా అని అడిగితే మాత్రం డిప్యూటేషన్ మీద ఇక్కడ విధులు నిర్వహిస్తున్నానని మాత్రమే సమాధానం చెప్పుతున్నా డని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఆ ఉద్యోగం చేస్తున్న వ్యక్తి మానవపాడు స్థాని కంగా కావడం మళ్లీ సొంత ఊరిలోనే ఏళ్లతరబడి డ్యూటీ చేయడం పట్ల గ్రామ స్తులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. మరి ఇది ఇలా ఉంటే అతగాడి సొంత ఇల్లు హాస్పిటల్ పక్కనే కూత వేటు దూరంలోనే ఉంది. దీంతో డ్యూటీ టైం షెడ్యూల్‌లో కూడా రకరకాల మార్పులు ఉంటాయని ఆరోపణలు వినిపి స్తున్నాయి. వైద్యం కోసం వచ్చే రోగులు డాక్టర్ల కోసం గంటల తరబడి వేచి ఉండే దుస్థితి ఏర్పడిందని వాదనలు వినిపిస్తున్నాయి. ఆ ఉద్యోగి స్థానికుడు కావడంతో సహచర ఉద్యోగులు కూడా వారి విధులకు సమయపాలన పాటించడం లేదని వాదన వినిపిస్తోంది. ఎందుకంటే అతనే అన్ని మ్యానేజ్ చేస్తాడు అనే ఆరోపణలు వస్తున్నాయి. ఇంత జరుగుతున్నా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఏంటో అని రోగులు, గ్రామస్తులు అనుకుంటు న్నట్లు సమాచారం. ఏది ఏమైనా ఉద్యోగులు బదిలీ అయితే అక్కడ పారదర్శకత ఉంటుందని పలువురు చర్చించుకుంటున్నారు.


## ఎల్ఓసి లెటర్‌ను అందజేసిన ఎమ్మెల్యే



చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్‌రెడ్డి

**గద్వాల్ ప్రతినిధి ,మే 26 ప్రభాతవార్త:** గద్వాల్ జిల్లా కేంద్రంలో ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ధరూర్ మండల కేంద్రానికి చెందిన జానకమ్మ కృష్ణయ్యకు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం మంజూరు అయిన 75 వేల రూపాయల ఎల్‌ఓసీ లెటర్ ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా జానకమ్మ కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగినది .ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడు ,ఎంపీపీ విజయ్ పాల్గొన్నారు .

## షార్ట్ సర్క్యూట్‌తో కారు దగ్ధం



**మహబూబ్‌నగర్ బ్యూరో, మే26, ప్రభాతవార్త:** షార్ట్ సర్క్యూట్‌తో కారు దగ్ధమైన ఘటన మహ బూబ్‌నగర్ జిల్లా కేంద్రం లో చోటుచేసుకున్నది. ఆది వారం సాయం త్రం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో భారీగా ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. ఇదే సమయంలో ఎస్‌వీఎస్ దవాఖానకు ఎదురుగా ప్రధాన రహదారిపై ఆగి ఉన్న ఒక్కసారి మంటలు రావడంతో అందరూ భయాందోళనకు గురయ్యారు. షార్ట్ సర్క్యూట్ జరిగిన సమయంలో కారులో ఎవరు లేకపోవడంతో ప్రమాదం తప్పింది. షార్ట్ సర్క్యూట్ వల్లే ప్రమాదం జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు.

## ఉద్యమకారులకు సన్మానం చేయాలి

### 1969 ఉద్యమ కారుల సంఘం అధ్యక్షులు డిమాండ్

**గద్వాల ప్రతినిధి మే 26 ప్రభాతవార్త:** జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సందర్భంగా 1969 ఉద్యమ కారులను సన్మానం చేయాలని ఉద్యమకారుల సంఘం జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు మోహన్ రావు జిల్లా అధికారులను కోరారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో 1969 తోలి తెలంగాణ ఉద్యమకారుల పోరాటము మరువలేనిదన్నారు. నాటి పోరాట స్పూర్తితోనే మలిదశ పోరాటానికి ఊపిరి పోసిందన్నారు. అప్పటి యూ.పి.ఏ. భారత ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రం 29వ రాష్ట్రంగా ఆవిర్భవించిందన్నారు. సోనియాగాంధీ నేతృత్వంలో రాష్ట్రం ప్రకటించడం జరిగిందన్నారు. ప్రస్తుత తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం జూన్ 2వ తేదిన ఘనంగా నిర్వహించాలని తీర్మానం చేసిన సందర్భంలోఉద్యమకారులసంఘం ప్రతినిధులుగా ప్రభుత్వానికి నివేదిస్తున్న అంశం జిల్లా కేంద్రం, రాజీమార్గం రోడ్డులో ఉన్న స్మృతి వనం అమర వీరుల స్థూపానికి నివాళి అర్పిస్తున్న కార్యక్రమంతో పాటు 1969 గద్వాల ప్రాంతతెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల అమరవీరుల విగ్రహాలు గద్వాల పట్టణం, రథశాల సమీపంలోకొట్టం వేణుగోపాల్‌పార్క్లో కొట్టంవేణుగోపాల్ శ్రీపాశంసర్వా రెడ్డి విగ్రహాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అట్టి స్థలంలో జూన్2న అమరవీరుల కుటుంబాలతో సహా ఉద్యమకారులను ఘనంగా సన్మానించాలని కోరారు. తగిన విధంగా వారికి గుర్తింపు ఇవ్వాలని కోరుతున్నాము అన్నారు.

## చౌడేశ్వరీ మాతా ఆశీస్సులు అందరికీ ఉండాలి

మొదటి పేజీ తరువాయి భాగం..

ప్రార్థించారు. ఆదివారం మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని పాలకొండలో నూతనంగా నిర్మించిన ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ప్రస్తుత సాంకేతిక జీవనంలో ఆధ్యాత్మిక చింతన ఎంతో అవసరమని పేర్కొన్నారు. మానసిక ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరికీ దైవ చింతన ఉండాలని చెప్పారు. ప్రశాంత వాతావరణంలో కొలువైన అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకొని మానసిక ఆధ్మాతిక చింతనలో గడపాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, సిరాజ్‌ఖాద్రి, లక్ష్మణ్‌యాదవ్, పటేల్‌శ్రీనివాస్‌రెడ్డి, శివుడు, ఆంజనేయులు, గోపాల్ శ్రీను, మల్లేష్ పాల్గొన్నారు.

# మార్షల్ ఆర్ట్స్‌కు అన్ని విధాలా సహకరిస్తాం

- ◆ఉచిత కరాటే శిక్షణ అభినందనీయం
- ◆టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎస్ వినోద్‌కుమార్

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే26,ప్రభాతవార్త :** 26 ఏండ్ల నుంచి ఉచిత కరాటే శిక్షణ అందిస్తుండడం అభినందనీయమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని గాందీ రోడ్ పాఠశాల ఆవరణలో కింగ్ షోటోఖాన్ కరాటే డు ఇండియా జహంగీర్ పాషాఖాద్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేసవి ఉచిత కరాటే శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వైస్ చైర్మన్ చెన్న వీరయ్య, కోశాధికారి తిరుపతయ్య, కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఉపాధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా



విద్యార్థులకు పండ్లు అందజేస్తున్న వినోద్‌కుమార్



శిక్షణ ప్రారంభిస్తున్న వినోద్‌కుమార్

వినోద్‌కుమార్ మాట్లాడుతూ మే2న ప్రారంభమైన శిక్షణకు 150 మంది విద్యార్థులు నిరంతరంగా హాజరై శిక్షణ తీసుకోవడం పిల్లలను తల్లిదండ్రులు పంపడం కూడాఅభినందనీయమన్నారు. గత కొన్నేండ్లుగా జాహంగీర్ పాషా ఖాద్రి ఉచిత శిక్షణ ఇవ్వడం సంతోషమని ఆయన లాంటి వ్యక్తి ఇక్కడ ఉండడం పాలమూరు విద్యార్థుల వరమన్నారు. మార్షల్ ఆర్ట్స్ అన్ని విధాలా సహకారం అందిస్తామన్నారు. స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి స్థలం కేటాయిస్తామని, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వం అధికార ప్రతినిధి జితేందర్‌రెడ్డి సహకారంతో అన్ని రకాల మార్షల్ ఆర్ట్స్ శిక్షణకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వినోద్‌కుమార్‌ను నిర్వాహకులు సన్మానించారు. అనంతరం విద్యార్థులకు ఆయన పడ్లు పంపిణీ చేసి, మార్షల్ ఆర్ట్స్‌లో రాణించిన విద్యార్థులను అభినందించి శాలువాతో సన్మానించారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**కల్వకుర్తిరూరల్, మే 26 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2008-2009లో 10వ తరగతి పూర్తి చేసుకున్న ఎస్సెస్సీ విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో అపూర్వ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులకు విద్యాబోధనలు నేర్పిన గురువులు మల్లయ్య (రిటైర్డు హెచ్‌ఎం), రాములునాయక్ (జీవశాస్త్రం), సుగుణ(రిటైర్డు పీఈటీ), నారాయణగౌడ్ (తెలుగు), రేణుక (హిందీ), మురళీధర్‌రెడ్డి (ఇంగ్లీష్), రవీంద్రాచారి (రిటైర్డు గణీతం), సురేందర్‌గౌడ్ (సోషల్)లు ముఖ్య అతిథులుగా హాజరు కావడంతో వారిని పూర్వ విద్యార్థులు పూలు చల్లుతూ ఘన స్వాగతం పలికారు. పాఠశాల ఆవరణలో ఉన్న సరస్వతి మాత విగ్రహానికి పూలమాలలు వేసి గురువులు కొబ్బరి కాయ కొట్టి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా తమతో కలిసి చదువుకొని నేడు వారి మధ్యలో లేని తోటి మిత్రులు శ్రీశైలం, తిరుపతయ్య,



తోటి స్నేహితులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం



ఆత్మీయ సమ్మేళనంలో ఉపాధ్యాయులతో విద్యార్థులు

శివరాం, భారతి, విద్యాబుద్ధులు నేర్పిన గురువు పీఈటీ యశోద ఇటీవల మృతి చెందడంతో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు తమ అనుభవాలను, తమ జ్ఞాపకాలను, అనాటి మధుర స్మృతులను, ఉపాధ్యాయులతో వారికున్న సంబంధాలను తెలియజేసుకొనిఎంతో ఉల్లాసంగా, ఉత్సాహంగా కార్యక్రమాన్ని చేపట్టారు. ఉపాధ్యాయులు తమ చక్కటి సందేశాన్ని విద్యార్థులకు వినిపించడంతో పాటు విద్యార్థులతో తమక్కు బంధాన్ని తెలియజేశారు. విద్యాబుద్దులు నేర్పినగురువులనుపూలమాలలుశాలువాలతో సన్మానించి మెమెంటోలతో బహుకరించారు. అదే విధంగాతమతోటి స్నేహితులు మణెమ్మ, లావణ్యలకు ఉపాధ్యాయులచేతుల మీదుగా ఆర్థిక సహాయాన్ని అందించారు. అక్కడే గురువులతో కలిసి విద్యార్థులు భోజనలు చేశారు. పూర్వ విద్యార్థులఆత్మీయ కలయికసమ్మేళన కార్యక్రమాన్ని ముందుండి విజయవంతం చేసిన జిల్లెల్ల ఆంజనేయులుకు తోటి మిత్రులు చిరు సన్మానం చేశారు. కార్యక్రమంలో ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# కార్యకర్తకు అండగా బిఆర్ఎస్ పార్టీ

### పార్టీ ఇన్సూరెన్స్ చెక్కు అందజేసిన మాజీ ఎమ్మెల్యే

**కొత్తకోట మే26 ప్రభాతవార్త:** కార్యకర్తకు అండగా బిఆర్ఎస్ పార్టీ, కెసిఆర్ ఉన్నాడని ప్రతి కార్యకర్తను కడుపులో పెట్టుకొని చూసుకుంటామని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం కొత్తకోట మండలం ఈదులబావి తండాలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త మృతి చెందడం జరిగింది. చనిపోయిన వ్యక్తికి పార్టీ సభ్యత్వం ఉండడంతో ఇన్సూరెన్స్‌కు దరఖాస్తు చేసుకోగా పార్టీ నుండి రెండు లక్షలు మంజూరయ్యాయి. అట్టి చెక్కును బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే నేరుగా ఇంటికి వెళ్లి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే నేరుగా ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కెసిఆర్ సహకారంతో రైతు భీమా ద్వారా 5 లక్షలు, బిఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ ద్వారా 2 లక్షలు మొత్తం కుటుంబానికి 7 లక్షల సాయం అందించమని తెలిపారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశ పెట్టిన రైతు భీమా ద్వారా 5 లక్షల నగదు నెల రోజుల లోపల అతని భార్య లక్ష్మీ ఖాతాలో జమ చేయడం జరిగిందని కెసిఆర్ ముందు చూపుతో పేద ప్రజలకు కష్ట కాలంలో అండగా నిలిచింది కెసిఆర్ అని అన్నారు. ప్రతి కార్యకర్తను కడుపులో పెట్టుకోని చూసుకుంటామని అధికారం లేదని నిరాశపడొద్దని అధికారం ఉన్న లేకున్నా పార్టీ అండగా ఉంటుందని పెర్కొన్నారు. రానున్న రోజుల్లో మనకు మంచి రోజులు వస్తాయని తప్పకుండ మళ్ళీ మనం కెసిఆర్ నాయకత్వంలో అధికారంలోకి వస్తామని దీమా వ్యక్తం చేశారు 10 సంవత్సరాలు మనం చేసిన అభివృద్ధి ప్రతి పల్లెల్లో కనిపిస్తుందని తెలిపారు.



బాధిత కుటుంబానికి ఇన్సూరెన్స్ చెక్కును అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే

కాంగ్రెస్ పార్టీ 420 హామీలతో ప్రజలను తప్పుదోవ పట్టించి అధికారంలోకి వచ్చిందని అన్నారు. 420 హామీలో ఒక్కటి మాత్రమే అమలు చేసిందని ప్రజలు అన్ని గమనిస్తున్నారని తెలిపారు. ఇప్పటికే ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల వ్యతిరేకం స్టార్ట్ అయిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కరెంట్ పోయింది తాగునీటి కష్టాలు, రైతులకు సాగునీరు అవస్థలు ఎదురయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీవైస్ చైర్మన్ వామన్ గౌడ్, ఎంపీపీ గుంత మౌనిక, మాజీ జడ్పీటీసీ విశ్వేశ్వర్, జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, మాజీ సర్పంచులు లక్ష్మణ్ నాయక్, గోపాల్ నాయక్,లక్ష్మణ్ నాయక్, పరమేష్, కౌన్సిలర్ తిరుపతయ్య, గులాబీ గోవింద్, రాయినిపేట లాలు, అంజి, రవీందర్ రెడ్డి, నగేష్‌రెడ్డి కానాయపల్లి గ్రామ అధ్యక్షులు రాజ, సంకిరెడ్డిపల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.

# గాలివాన బీభత్సం

- నాగర్‌కర్నూల్ జిల్లాలో పిడుగుపాటుకు ఇద్దరి మృతి
- ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం
- విరిగి పడిన చెట్లు... తెగిన విద్యుత్ వైర్లు
- విద్యుత్ సరఫరాలో అంతరాయం

**కల్వకుర్తి, నాగర్‌కర్నూల్, మే 26 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఆదివారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన వర్షం కురియడంతో వర్ష భీభత్సం సృష్టించింది. ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం గ్రామాల్లో విధ్వంసం సృష్టించడంతో పలు చోట్ల చెట్లు విరిగి పడటంతో రాకపోకలకు పలు చోట్ల తీవ్ర అంతరాయం ఏర్పడింది. కల్వకుర్తి పట్టణంలో ఆదివారం సాయంత్రం ఈదురు గాలులతో గంట పాటు కుండపోత వర్షం కురియడంతో ప్రజలు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొన్నారు. కల్వకుర్తి పట్టణంలోని పలు కాలనీల్లో, ప్రభు త్వాసుపత్రిలో చెట్లు విరిగిపడ్డాయి. కొన్ని ప్రాంతాల్లో రేకుల కప్పులు ఈదురు గాలులకు ఎగిరిపోయాయి. ఈదురుగాలులతో కూడిన వర్ష భీభత్సానికి విద్యుత్ వైర్లు తెగడంతో స్తంభాలు నేల కొరిగాయి. విద్యుత్ అధికారులు ముందస్తు చర్యలో భాగంగా విద్యుత్ సరఫరాను నిలిపి వేయడంతో ఎలాంటి ప్రమాదాలు సంభ వించలేదు. భారీ ఎత్తున



ఇందిరానగర్ కాలనీలో విరిగిన చెట్లు

వీచిన గాలులకు తెగిపోయిన విద్యుత్ వైర్ల పునరద్దరణ విద్యుత్ శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. జడ్చర్ల నియోజకవర్గంలోని నవాబ్‌పేట ఇప్పటూరు గ్రామంలో భారీ వర్షానికి వృక్షాలు నేలకొరిగాయి. విద్యుత్ స్తంభాలు నేలమట్టం కావడంతో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. పలుచోట్ల ఇండ్ల పైకప్పు కూలిపడ్డాయి. ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. బిజినేపల్లి మండలం నందివడ్డెమాన్ గ్రామంలో పిడుగు పాటుకు గోపాల్‌రెడ్డి (45) మృతిచెందాడు. అదేవిధంగా తెలకపల్లి మండలకేంద్రంలో పిడుగుపాటుకుల కృష్ణ(13) మృత్యువాత పడ్డారు.







## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



మేఘారెడ్డి అభయహస్తం ద్వారా ఆర్థిక సహాయం చేస్తున్న మండల పార్టీ అధ్యక్షుడు వాడల పర్వతాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు

**రేవల్లి మే 26 ప్రభాతవార్త:** రేవల్లి మండల కేంద్రంలో టప్ప బంగారమ్మ (43) ఉమ్మడి ఎల్లమ్మ, సంవత్సరాలు ఆరోగ్యం బాగలేక చనిపోవడం జరిగింది రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాడల పర్వతాలు వారు ఉమ్మడి మండలా ఇన్చార్జ్ సత్యశిలా రెడ్డి ఈ విషయాన్ని ఇద్దరు కలిసి ఎమ్మెల్యే మేఘారెడ్డి దృష్టికి తీసుకుపోగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అభయహస్తం ద్వారా చనిపోయిన టప్ప బంగారమ్మ, ఉమ్మడి ఎల్లమ్మ ఒక్కోక్క కుటుంబానికి 5000 రూపాయలు ఆర్ధిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాల్‌రెడ్డి టప్పరాజయ్య సురేష్, దేవయ్య, సుధాకర్, ఆంజనేయులు, రాములు, సుల్తాన్ బాలయ్య, మల్లేష్, కృష్ణయ్య,స్వామి, స్వామి సుబ్బయ్య, రాములు, చిన్నయ్య, జింకల శీను బాలస్వామి, దేవయ్య, సైతులు మహేష్ పాల్గొన్నారు.

## సమస్త మానవాళి భగీరథుడికి రుణపడి ఉండాలి



ఆర్థిక సహాయం అందజేస్తున్న గుర్రాల రాంభూపాల్‌రెడ్డి

**కల్వకుర్తి, మే 26 ప్రభాతవార్త:** కల్వకుర్తి తాలూకా సగర సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 30న మహారుద్ర హోమం నిర్వహిస్తున్న కార్యక్రమానికి బీజేపీ నేత గుర్రాల రాంభూపాల్‌రెడ్డి రూ.10వేల విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ భగీంథుడికి సమస్త మానవాళి రుణపడి ఉండాలి, భగీరథ మహార్షి తన జీవితాన్ని పణంగా పెట్టి పరమ పవిత్రమైన గంగా మాతాను తన కఠోర సాధనతో భువి మీదకు తీసుకొచ్చి కోట్లాది ప్రాణాలను కాపాడిన దేవుడుగా వర్ణించారు. సగర సంఘం వారు నిర్వహిస్తున్న మహారుద్ర హోమం వలన హైందవ ధర్మానికి మంచి జరుగుతుందని, ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటారన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు నరెడ్ల శేఖర్‌రెడ్డి, సగర సంఘం నాయకులు పడకంటి వివేకానంద,వావిలాల భీమయ్య, వేముల చిరంజీవి, శేగూరి దుర్గయ్య, పడకంటి రాజు, యాదగిరి, హరికృష్ణ,సురేష్, నరేష్ తదితరులు ఉన్నారు.

## వివాహ వేడుకకు హజరైన ఎమ్మెల్యే



**అలంపూర్ మే 26 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని ఉండవల్లి మండలం పరిధిలోని కలుగోట్ల గ్రామానికి చెందిన ఎండి ఖలీల్ భాషా వివాహ వేడుకకు ఎమ్మెల్యే విజేయుడు హజరయ్యారు. అనంతరం నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల్ జిల్లా మత్స్యశాఖ చైర్మన్ టీ.గోపాల్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీస్వయంభు లక్ష్మీవెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న జిల్లా అడిషనల్ కలెక్టర్



**మల్దకల్ మే 26 ప్రభాతవార్త:** మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దర్శించుకున్న జోగులాంబ గద్వాల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వరరావు వారికి ఆలయఅర్చకులు ప్రత్యేకపూజలు నిర్వ హించారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి శేషవస్త్రంతో సన్మానించారు.

## డాక్టరేట్ పట్టా పొందిన వనపర్తి వాసి పూరి సురేష్ శెట్టి



**వనపర్తి ప్రతినిధి మే 26 ప్రభాతవార్త:** వనపర్తికి చెందిన వాసవి సేవా సమితి జాతీయ అధ్యక్షుడు పూరి సురేష్ శెట్టికి ఆసియా ఇంటన్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు డాక్టరేట్ అవార్డు ప్రదానం చేశారు తమిళనాడులోని హోసూర్‌లో విజయన్ అకాడమీ ఫౌండర్ ఎఐసిఎ అడ్వైజరీ బోర్డు మెంబర్ మాస్టర్ బాబు విజయన్, ఇండియా, ఆఫ్రికా ట్రైడ్ కౌన్సిల్ కమిషనర్ డాక్టర్ పి రాధాకృష్ణన్, సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమాన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ కుమార్, డాక్టర్ ఎస్. రవి చంద్రన్ చేతుల మీదుగా అరుదైన గౌరవ డాక్టరేట్ పట్టా ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పూరి సురేష్ మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో తాను చేసిన సేవలను గుర్తించి ఇంతటి అరుదైన గౌరవం ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు.

## మానవసేవే మాధవసేవ

### కనిమెట్ట తాజా మాజీ సర్పంచ్ గాదం రాణి పరమేష్

**కొత్తకోట మే 26 ప్రభాతవార్త:** మానవసేవ మాధవసేవ అని మనం చేసే సేవ మనకు గౌరవాన్ని తీసుకువస్తుందని కనిమెట్ట తాజా మాజీ సర్పంచ్ గాదం రాణి పరమేష్ అన్నారు. కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామంలో గత ఆరు 6 సంవత్సరాల నుంచి కీర్తిశేషులు గాదం బుచ్చన్న, గాదం చిన్నమ్మ, శ్రీనివాసులు జ్ఞాపకార్థంతో వారి కుమారుడు గాదం పరమేష్ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి పలువురి దాహార్తిని తీర్చినట్లు సర్పంచ్ రాణి తెలిపారు. గ్రామ బస్ స్టాండ్ దగ్గర వేసవికాలం చలివేంద్రం ద్వారా ప్రయాణికులకు, ఎన్‌హెచ్-44 రహదారి వెళ్లే బాటసారులకు, ఆటో ప్రయాణికులకు, డ్రైవర్లకు ఎంతో ఉపయోగపడడం జరిగిందని తెలిపారు. దింతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తు సర్పంచ్ కుటుంబాన్ని అభినందించారు.



## పిడుగు పాటుకు రైతు మృతి

**బిజినేపల్లి,మే 26 ప్రభాతవార్త:** నంది వడ్డేమాన్ గ్రామానికి చెందిన రైతు అంజన్‌రెడ్డి (49) ఆదివారం సాయంత్రం వర్షానికి పిడుగుపాటుకు గురై మృతి చెందాడు. అంజన్‌రెడ్డితో పాటు కొడుకు తిరుపతిరెడ్డి సాయంత్రం వేళ పంట పొలం దగ్గరికి వెళ్లినట్లు మృతుని భార్య అనసూయ తెలిపారు. గాలితో కూడిన వర్షం ప్రారంభం కాగానే తిరుపతిరెడ్డి ఇంటికి చేరుకోగా అంజన్‌రెడ్డి పొలంలో ఉన్న చెట్టే వద్ద వెళ్లినట్లు తెలిపారు. ఉరుములతో కూడిన వర్షానికి పిడుగు పడి అంజన్‌రెడ్డి అక్కడికక్కడే మృతి చెందినట్లు వివరించారు. మృతుడికి కొడుకు, భార్య ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు, తోటి రైతులు కోరారు.

## డ్రాగన్ శాటో స్పోర్ట్స్ వారి ఆధ్వర్యంలో కరాటే బెల్ట్ టెస్టు



విద్యార్థులకు కరాటే బెల్టులు అందజేసిన దృశ్యం

**మక్తల్,మే 26 ప్రభాతవార్త :** మక్తల్‌లో డ్రాగన్ శోటాకాన్ కరాటే డు స్పోర్ట్ వారి ఆధ్వర్యంలో కరాటే బెల్ట్ టెస్టు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మక్తల్ మోడల్ ఆఫీసర్ అనిల్‌గౌడ్, మత్స్యకార సంఘం అధ్యక్షులు కోళ్ల వెంకటేష్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఈ కరాటే వలన మానసిక ఉల్లాసము, శరీర దారుఢ్యము, సమాజంలో గౌరవం, ఈ క్రీడ (ఎస్‌జిఎఫ్) స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్‌లో ఉండడం మన అదృష్టం అన్నారు. వారు మాట్లాడుతూ కరాటే వ్యవస్థాపకులు వారికి శాలువాలతో ఘనంగా సన్మానించారు.అనంతరం కరాటే విద్యార్థులకు ఎల్లో, గ్రీన్, ఆరెంజ్, బ్లూ, మెరూన్, బ్రౌన్ బెల్టులను 200 మంది చిన్నారులకు అందజేశారు. 10 మంది విద్యార్థులు బ్లాక్ బెల్టును సాధించారు. అనంతరం కరాటే వ్యవస్థాపకులు సలాంబిన్ ఉమర్ మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం వలన ఆత్మరక్షణతోపాటు మనలను మనము రక్షించుకుంటామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆధ్య ఇన్స్టిట్యూట్ హారతి, జయశ్రీ, కరాటే చీఫ్ ఎగ్జామినర్ సి. అమ్రేష్, వైస్ ప్రెసిడెంట్ కె. అంజన్ ప్రసాద్, టోర్నమెంట్ ఇంఛార్జి ఎండి సలీం, కరాటే మాస్టర్లు అర్ఫత్, శేఖర్, మోసిన్, ధరణి, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**చిన్నచింతకుంట,మే 26 ప్రభాతవార్త:** ఉమ్మడి మండల పరిధిలోని అప్పంపల్లి గ్రామంలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో 1994,95 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు ప్రాథమిక పాఠశాలలోని ఆవరణలో ఒక చోటికి చేరి ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సరదాగా గడిపారు. తమకు విద్యాబుద్దులు నేర్పించి ఉన్నత స్థాయికి ఎదిగేందుకు కృషి చేసిన గురువులైన వెంకటన్న,సాయిలు, నజీర్ అహ్మద్, సిద్ధేశ్వర్, వెంకటేష్, బత్తుల బాలరాజు, భాస్కర్‌లను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## పిడుగు పాటుకు బాలుడు మృతి



**తెల్కపల్లి, మే 26 ప్రభాతవార్త:** పిడుగు పడి బాలుడు మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు అందించిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన దండు లక్ష్మణ్ (12) అనే బాలుడు ఆదివారం తన తండ్రి వెంకటయ్యతో కలిసి మేకలు మేపడానికి పొలానికి వెళ్లాడని సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం ప్రారంభమై పిడుగు పడిబాలుడు లక్ష్మణ్ అక్కడికక్కడే మృతి చెందినట్లు వారు తెలిపారు. కళ్ల ముందరే కుమారుడు పిడుగు పడి చనిపోవడంతో తండ్రితో పాటు కుటుంబ సభ్యుల రోదనలు ఆకాశా న్నంటాయి. బాలుడు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్నాడు. బాలుని మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## ఉరి వేసుకుని యువకుడి ఆత్మహత్య



ఉరి వేసుకుని మృతి చెందిన శశాంక్‌రెడ్డి



మృతుడు శశాంక్‌రెడ్డి (ఫైల్)

**లింగాల, మే 26 ప్రభాతవార్త:** మామిడి చెట్టుకు ఉరి వేసుకుని శశాంక్‌రెడ్డి (32) అనే యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కొత్తకుంటపల్లి గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసుల, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మండలంలోని చెన్నంపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వనజ, విష్ణువర్ధన్‌రెడ్డికి మృతుడు ఏకైక కుమారుడు. మృతుడు సిఏ పూర్తిచేసి హైదాబాద్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. గత రెండేళ్ల క్రితం దేవరకొండ సమీపంలోని చెరుకుపల్లికి చెందిన ప్రణీతతో వివాహం జరిగింది. వీరు ఇరువురు హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నారు. కాగా మృతుడు బెట్టింగ్, ఇతర అలవాట్లకు బానిస అయి లక్షలాది రూపాయలు అప్పులు చేసినట్లు తెలిపారు. అయితే చేసిన అప్పులు తల్లిదండ్రులకు చెప్పకపోవడం, అప్పులు తీర్చే మార్గం లేకపోవడంతో ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఆదివారం హైదరాబాద్ నుంచి రాత్రికి రాత్రే లింగాలలోని తన ఇంటికి రాకుండా తోటల చెట్టు దగ్గర కుమారుడు ఉన్నది గమనించి దగ్గరకు వెళ్లి చూడగా చెట్టుకు ఉరి వేసుకుని మృతి చెందిన కనిపించాడు. మృతునికి ఎలాంటి సంతానం లేదు. సంఘటన స్థలాన్ని ఎస్సై జగన్‌మోహన్ పరిశీలించారు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## సబ్సిడిలో జీలుగ విత్తనాలు

### మండల వ్యవసాయ అధికారి ఢాకేశ్వర్‌గౌడ్



**చిన్నంబావి,మే 26 ప్రభాతవార్త:** రైతుల పంట పొలాలను సారవంతం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం పచ్చిరొట్ట ఎరువుగా ఉపయోగపడే జీలుగ విత్తనాలు రైతులకు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి డాకేశ్వర్‌గౌడ్ ఒకప్రకటనలో తెలిపారు. జీలుగ విత్తనాలు 60 శాతం సబ్సిడిపై 30 కేజీల బస్తా 1116 రూపాయలు చెల్లించి తీసుకెళ్లాలని అవసరమైన రైతులు ఆయా గ్రామాలకు సంబంధించిన రైతు వేదికలలో వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి పొలం పాస్‌బుక్, ఆధార్ కార్డు జిరాక్స్‌లను తీసుకెళ్లి పర్మిట్ తీసుకుని జీలుగ విత్తనాలు సప్లై చేసే కేంద్రంలో విత్తనాలు పొందాలని మండల వ్యవసాయ అధికారి తెలిపారు.

# మనం తినే ఆహారం ఎంత సేఫ్ ?

- హోటళ్లలో ఫ్రీజర్లలో నిల్వ ఉంచి వంటకాలు
- కాసుల కక్కుర్తికి ఇష్టారీతిగా వ్యాపారం
- ప్రజల ప్రాణాలతో చెలగాటమా..?
- నాణ్యత పాటించని రెస్టారెంట్లు..హోటళ్లు..
- నామమాత్రంగా అధికారుల తనిఖీలు



**మనం నిత్యం హోటళ్లలో తినే ఆహారం ఎంత సేఫ్. లొట్టలేసుకుంటూ హోటళ్లలో భుజించే ఆహానం పరిశుభ్రమైనదేనా..నాణ్యతా విలువలు పాటించి తయారు చేశారా..అసలు ఏ రోజు వండిన ఆహారం ఆరోజే మనకు వడ్డిస్తున్నారా..ముఖ్యంగా నాన్ వెజ్ విషయంలో బిర్యానీ తయారీలో ఏం మసలాలు వాడుతున్నారు.. ఏఏ కలర్స్ ఉపయోగిస్తున్నారు.. ఒక్క క్షణం ఆలోచిద్దాం.. ప్రజల ప్రాణాలు కాపాడాల్సిన ఫుడ్ సేఫ్టీ అధికారులు పత్తాలేరు.. హోటళ్లు, రెస్టారెంట్లలో కనీస ప్రమాణాలు లేకుండా యజమానులు వ్యాపారం చేస్తున్నా కనీసం పట్టించుకునే నాథుడే కరువయ్యాడు.**

- మహబూబ్‌నగర్ బ్యూరో, మే 26, ప్రభాతవార్త

మనం తినే పదార్థాలు రుచిగా ఉండడమే కాదు, పరిసరాలు పరిశుభ్రంగా ఉండడం కూడా అంతే ముఖ్యం. ఉమ్మడి జిల్లాలోని కొందరు హోటళ్ల యజమానులు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. కానీ కొన్ని చోట్ల పరిశుభ్రతను గాలికొదిలేస్తున్నారు. రోడ్డు పక్క బండ్లు, చిన్న హోటళ్లే కాదు..పెద్ద పేరున్న హోటళ్లలో కూడా శుభ్రత, ఆహారా పదార్థాల నాణ్యత దారుణంగా ఉంటుంది. పరిశుభ్రత, నాణ్యత లేకుండా హోటళ్లు నిర్వహిస్తున్నా ఫుడ్ సేఫ్టీ అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. హోటళ్ల లైసెన్స్‌కు సంబంధించి హోటల్ యాజమాన్యాన్ని ప్రశ్నించడంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు విఫలమయ్యారనే చెప్పవచ్చు. చాలా వరకు హోటళ్లు, రెస్టారెంట్లు కాలం చెల్లిన లైసెన్స్‌లు చూపిస్తూ పబ్బం గడుపుతున్నారు. ఏమైనా సమస్య ఉన్న ఎవరికి చెప్పాలో దిక్కుతోచని స్థితిలో ప్రజలు ఉండిపోతున్నారు. ప్రధానంగా పెబ్బేరు వెళ్లే రహదారి గుంట, మారెమ్మకుంట దగ్గర, వైన్‌షాప్ పక్కన నిప్పులపై కాల్చిన కూర అనే పేరు మీద కొందరు వ్యక్తులు డబ్బు లక్ష్యంగా అడ్డమైన మసాలాలు, రంగులు కలుపుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. రహదారి గుండా ఉండే హోటల్లో ఎటువంటి నిలవ పదార్థాలు ఫ్రిడ్జ్‌లో ఉండాలి కిచెన్ అంతా ఎప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని, ఫ్రిజ్‌లో ఎటువంటి నాన్ వెజ్ వంటకాలు వెజిటేరియన్ వంటకాలు నిలవ ఉంచకుండా ఉండాలని, అదేవిధంగా ఆయిల్ విషయంలో కూడా జాగ్రత్తలు చేపట్టాలనే అవగాహన కల్పించకపోవడంలో ఫుడ్ సేఫ్టీ అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది. ఇదే అదునుగా హోటల్ యజమానులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. మనం తింటున్న ఆహారంలో ఇష్టారీతిగా రంగులు కలుపుతున్నారనే విషయం ఎంత మందికి తెలుసు. కేవలం రుచికే ప్రాధాన్యత ఇస్తూ లొట్టలేసుకుంటూ తినడం కాదు..దాని వెనకాల ఎంత అనారోగ్యం ఉందో కూడా గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మన ప్రాణాలతో వ్యాపారులు చెలగాటం ఆడుతున్నారా ప్రజలకు ఎన్నిసార్లు సమస్యలు ఎదురైనా గానీ ఎవరికి చెప్పాలో తెలియక ఆయోమయంలో ఉండిపోతున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వ్యాపారులపై ఫుడ్ సేఫ్టీ అధికారుల తీరు మారడం లేదు.

### ఫిర్యాదు చేసినా ఫలితం లేదా..

ఉమ్మడి పాలమూరు జిల్లాలో వేలాదిగా హోటళ్లు, రెస్టారెంట్లు కొత్త కొత్తగా ఏర్పాటు చేస్తున్నారు. నియమ, నిబంధనలు, జాగ్రత్తలు, లైసెన్సులు కూడా లేకుండా హోటళ్లు, స్ట్రీట్ ఫుడ్ సెంటర్లను స్టార్ట్ చేస్తున్నారు. రోడ్ సైడ్ ఫుడ్ తినే వారి సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతున్నది. ఆహారాన్ని తిన్న తర్వాత అక్కడ ఏదైనా సమస్య ఉంటే ఎవరికి చెప్పాలి తెలియక హోటల్ యజమానల పై చివాకులు పెట్టి వెళ్ళిపోతుంటారు. మహబూబ్‌నగర్ జిల్లా నూతన కలెక్టరేట్ కార్యాలయంలోని ఆహార తనిఖీ అధికారి కార్యాలయానికి వార్త ప్రతినిధి పలుమార్లు వెళ్లినా అధికారులు ఎవరు అందుబాటులో లేకపోవడం గమనార్హం. కార్యాలయం సిబ్బంది ఉన్నా 'సారు' లేరు అని చెప్పుకొచ్చారు. కార్యాలయంల ఖాళీ కుర్చీలే దర్శనమిస్తాయి. ఎవరైనా సామాన్య ప్రజలు ఎక్కడైన ఆహారం కల్తీపై నాణ్యతా ప్రమాణాలపై ఫిర్యాదు చేసినా స్పందించడం లేదని ఆరోపిస్తున్నారు. జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి అందుబాటులో ఉండడం లేదని, తనిఖీలు కూడా నామమాత్రంగా చేపడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారి ఎప్పుడు అందుబాటులో ఉండరని, ఖాళీ కుర్చీ దర్శనమిస్తుందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీల విషయమై సామాన్య ప్రజల ఆహారం కల్తీ విషయమై చర్యలు తీసుకోవాలని సామాన్యులు కోరుతున్నారు.

### తనిఖీలు నామమాత్రమే..

ఇటీవల మహబూబ్‌గర్ ఫుడ్ సేఫ్టీ అధికారి మనోజ్‌కుమార్ పండ్ల దుకాణాలు పలు హోటళ్లలో తనిఖీలు నిర్వహించారు. అయితే అధికారులు, సిబ్బంది కొరత కారణంగా క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ, తనిఖీలు నిర్వహించడంలో సమస్యలు ఎదురవుతున్నట్లు తెలుస్తున్నది. జాతీయ రహదారి పొడవునా నేషనల్ హైవేపై రెస్టారెంట్లు, హోటళ్లు చాలా ఉన్నా అధికారులు తనిఖీలు నిర్వహించని కారణంగా నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తున్నది. జాతీయ రహదారిపై హోటల్ ఉన్న నేపథ్యంలో అన్ని గదులలో ఫుడ్ సేఫ్టీ అధికారులు వంటకాలను క్షుణ్ణంగా పరిశీలించి ప్రధానంగా హోటల్లో మాత్రం రంగులు కలిసి ఆహార పదార్థాలను తయారు చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. రంగులు కలిపిన ఆహారం తీసుకోవడంతో ఆరోగ్య సమస్యలు ఎదురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కాబట్టి రంగులతో తయారుచేసిన వంట పదార్థాలను ల్యాబ్ కు పంపించి పరీక్షలునిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.







కనీసం నాణ్యత పాటించకుండా ఇష్టారీతిగా హోటళ్ల నిర్వహణ (ఫైల్)

## బిజినేపల్లిలో 31.5 మి.మీ. వర్షం

### నేలకూలిన వృక్షాలు,విద్యుత్ స్తంభాలు .. అంధకారంలో గ్రామాలు

**బిజినేపల్లి,మే26 ప్రభాతవార్త :** మండలంలో ఆదివారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన గాలివాన బీభత్సం సృష్టించింది. వీచిన తీవ్రగాలులకు గ్రామాలతో పాటు వ్యవసాయ పంట పొలాల్లో విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయి గ్రామాలన్నీ అంధకారంలోకి వెళ్లిపోయాయి. కోటాలగడ్డ సమీపంలో ప్రధాన రహదారిపై చెట్టు విరిగిపడి వాహనదారుల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. మహదేవన్‌పేట గ్రామంలో పాఠశాల కంపౌండ్‌వాల్‌పై చెట్టు విరిగిపడి కంపౌండ్ వాల్ కూలిపోయింది. మండల కేంద్రంలోని శివారు ప్రాంతాల్లో ఉన్న రేకుల షెడ్లు ఈదురు గాలులకు నేలకొరిగాయి. మండలంలో 31.5 మి.మీ. వర్షపాతం కురవడంతో గతంలో కురిసిన వర్షాలకు తోడు ఈ వర్షం అన్నదాతలకు ఊరట కల్పించింది. కొన్ని గ్రామాల్లో సోమవారం విత్తనాలు విత్తేందుకు రైతన్నలు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.



మహదేవునిపేట పాఠశాల కంపౌండ్ వాల్‌పై కూలిన చెట్టు

## అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

**చిన్నంబావి,మే 26 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెద్దమారూర్ గ్రామానికి చెందిన దాసరి చిన్న కొమ్ములయ్య ఇటీవల అనారోగ్యానికి గురికావడంతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నిరుపేద కుటుంబం కావడంతో దాసరి చిన్న కొమ్ములయ్య భార్య కొన్ని సంవత్సరాల క్రితమే చనిపోవడం జరిగింది. అతనికి నలుగురు సంతానం ముగురు కూతుళ్లు, ఒక కుమారుడు కావడంతో వారి పోషణ భారం అతనిపై పడింది. ఇంటికి పెద్ద దిక్కైన అతనికి ఇటీవల క్యాన్సర్ వ్యాధితో చికిత్స చేయించుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న క్రమంలో గ్రామ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులందరూ కలిసి రూ. 66 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సంఘం సభ్యులు మాట్లాడుతూ పే బ్యాక్ టు సొసైటీలో భాగంగా ఆయనకు చేయూతను అందించాలని భావించి అందరి నుంచి విరాళాలు సేకరించి రూ. 66 వేలు హైదరాబాద్ బాలానగర్‌లో ఆయన ఉంటున్న ఇంటి దగ్గరికి వెళ్లి డబ్బులు అందజేశారు. సంఘం సభ్యులు మాట్లాడుతూ పే బ్యాక్ టు సొసైటీలో భాగంగా ఆయనకు చేయూతను అందించాలని భావించి అందరి నుండి విరాళాలు సేకరించినట్లు తెలిపారు. అందరు బాగుండాలి, అందులో మేముండాలి అనే ఉద్దేశంతో ఆయన వైద్య ఖర్చు నిమిత్తం సహాయం చేయడం జరిగిందని, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు గడ్డం శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి నాగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, క్యాషియర్ విష్ణువర్ధన్, బజారు మద్దిలేటి, డి. కురుమయ్య, డి. లక్ష్మణ్, అన్నల్‌దాస్, మధుసూదన్ గడ్డం శ్రీహరి, ఎద్దుల మద్దిలేటి, గడ్డం స్వాతిముత్యం, చిన్నమద్దిలేటి, రామకృష్ణ, గంగరాజు, పులెందర్, కుమార్, దాసరిరాజు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న అంబేద్కసంఘం నాయకులు

## విత్తనాల కొనుగోలులో జాగ్రత్తలు తప్పనిసరి

**బిజినేపల్లి,మే 26 ప్రభాతవార్త :** లైసెన్స్ ఉన్న డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని మండల వ్యవసాయ అధికారి నీతిరెడ్డి సూచించారు. ఆదివారం వట్టెం వెలుగొండ గ్రామాల్లో విత్తనాల కొనుగోలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. రైతన్నలు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో రసీదు తీసుకొని విత్తన కంపెనీ, లాట్నెంబర్, గడువు తేదీ, డీలర్ సంత కంవంటి వివరాలను విధిగా సరి చేసుకోవాలని పేర్కొన్నారు. లూజు విత్తనాలు కొనుగోలు చేయకూడదన్నారు. విత్తన ప్యాకెట్, సంచి, డబ్బాలపై సీల్ ఉన్నదా లేదా అని సరిచూసుకోవాలని ప్యాకెట్లపై జీఈపిఏసీ అప్రూవల్ నంబర్, తేదీ తదితర సమాచారం మన ప్రాంతంలోని సాగుకు అనువైనదో కాదో సరి చూసుకోవాలన్నారు. కొనుగోలు చేసిన విత్తనాలకు సంబంధించిన రసీదును జాగ్రత్తగా దాచుకోవాలని చెప్పారు. ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువగా విక్రయిస్తే సమాచారాన్ని వ్యవసాయ అధికారులకు తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న మండల వ్యవసాయ అధికారి

## విద్యతోనే వికాసం

- గణితం, సైన్స్‌పై అవగాహన కలిగి ఉండాలి
- రత్నగిరి ఫౌండేషన్ జాయింట్ మేనేజింగ్ ట్రస్టీ జూపల్లి జగన్మోహన్‌రావు



ట్రైనర్ వెంకటేష్‌ను సన్మానిస్తున్న నిర్వాహకులు

**కొల్లాపూర్,మే 26 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు విద్యతోనే వికాసం పొందుతారని విద్యార్థులు ముఖ్యంగా గణితం, సైన్స్‌పై పూర్తి అవగాహనతో చదివితేనే విజ్ఞానం అలవడుతుందని రత్నగిరి ఫౌండేషన్ జాయింట్ మేనేజింగ్ ట్రస్టీ జూపల్లి జగన్మోహన్‌రావు అన్నారు. ఆదివారం కొల్లాపూర్ పట్టణంలో మిని స్టేడియంలో రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేదిక మ్యాథ్స్ అవగాహన సదస్సు విజయవంతం అయింది. సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జూపల్లి జగన్ మోహన్‌రావు మాట్లాడుతూ నేటి విద్యార్థులలో బట్టి చదువులు ఎక్కువయ్యాయని దాని బారిన పడకుండా నాణ్యమైన అవగాహనతో కూడిన విద్యను అభ్యసించి అన్ని సబ్జెక్టులలో పట్టు సాధించి ఉన్నతమైన శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ ఏ టెక్నాలజీ లేని సమయంలోనే బట్టి లేని చదువుతో ఉద్యోగాలు సాధించామని అన్ని సబ్జెక్టులు ఫెయిలైన మ్యాథ్స్‌లో మాత్రం అందరు ఉత్తీర్ణ పొందేవారని బట్టిలేని సబ్జెక్టు మ్యాథ్స్ మాత్రమేనని ప్రతి ఒక్కరు భయపడకుండా ఉపాధ్యాయులను ప్రశ్నలడిగి వాటిని నివృత్తి చేసుకోవాలని సూచించారు. విద్య, క్రీడల పట్ల విద్యార్థులలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు రత్నగిరి ఫౌండేషన్ ఎల్లప్పుడూ తోడుంటుందని మరెన్నో కార్యక్రమాలు శ్రీకారం చుడుతుందని స్పష్టం చేశారు. రత్నగిరి ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మతేజ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి అర్థమేటిక్ రిజనింగ్ ట్రైనర్ టి. వెంకటేష్ విద్యార్థులకు మ్యాథ్స్ పట్ల ఉన్న భయాన్ని తొలగించి ఆసక్తిని పెంపొందించారు.తక్కువ సమయంలో ప్రశ్నలకు సమాధానాలు ఎలా రాబట్టాలో విద్యార్థులకు ప్రొజెక్టర్ ద్వారా వివరిస్తూ అవగాహన కల్పించారు. నిత్యం విద్యార్థులు ఆడుతున్న గేమ్స్ మాదిరిగానే మ్యాథ్స్ ఒక గేమ్ అని భయంతో కాకుండా ఇష్టంతో చేస్తేనే సాధించవచ్చని సూచించారు. అనంతరం ట్రైనర్ వెంకటేష్‌ను నిర్వాహకులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో రత్నగిరి ఫౌండేషన్ సభ్యులు సురేష్, చరణ్, శివకుమార్,సందీప్‌రెడ్డి, రాఘవేంద్రతో పాటు వివిధ గ్రామాల నుంచి దాదాపు 250 మంది విద్యార్థులు పాల్గొన్నారు.



# 'గాంధీ'లో డబ్బుల గోల

**కొందరి వ్యవహారంతో ఆస్పత్రికి అప్రతిష్ట**

**వైద్యుడిపై ఆరోపణలు**

**విచారణకు కమిటీ నియామకం**




**సికింద్రాబాద్, మే 26 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా వైద్య సేవలు అందించే సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రికి నానాటికి రోగుల సంఖ్య విపరీతంగా పెరిగిపోతున్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచే కాకుండా పక్క రాష్ట్రాల నుంచి రోగులు గాంధీ ఆస్పత్రిని ఆశ్రయిస్తున్నారు. ఇన్ పేషెంట్‌లుగా దాదాపు రెండు వేల మంది చికిత్సలు పొందుతుండగా ఔట్‌పేషెంట్‌లుగా ప్రతిరోజు 15 వందల నుంచి రెండువేల వరకు వస్తున్నారు. ప్రతి రోగికి గాంధీ ఆస్పత్రిలో వైద్యం అందించి ఆరోగ్యవంతులనుచేసి డిశ్చార్జ్‌చేసి పంపుతుంటారు. కొన్ని రోజులుగా ఉస్మానియా ఆస్పత్రి కంటే గాంధీ ఆస్పత్రికి రోగుల సంఖ్య పెరుగుతోంది. ఇలాంటి పరిస్థితిలో కొన్ని సంఘటనలు గాంధీ ఆస్పత్రి ప్రతిష్టను తగ్గిస్తున్నాయి. కొందరు సిబ్బంది, వైద్యుల కారణంగా గాంధీ ఆస్పత్రివైద్యులకు అప్రతిష్టపాలు చేస్తోంది. ఇలాంటి సంఘటనల వల్ల వైద్యులు అనవసర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**రోగి నుంచి డబ్బులు డిమాండ్ చేసిన వైద్యుడు...**

సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రిలో ఎలాంటి వైద్యమైనా ఉచితంగానే చేస్తారు. ప్రతి పేద ఇక్కడ వైద్యం చేసుకొని వెళుతుంటారు. కాగా ఓ పేషెంట్‌కు సర్జరీ చేసేందుకు వైద్యుడు డబ్బులు డిమాండ్ చేశారని విమర్శలు వచ్చాయి. గతంలో చిన్నచిన్న ఆరోపణలు వచ్చాయి. తాజాగా ఖమ్మం జిల్లా మధిరకు చెందిన వెంకట్‌రెడ్డి తీవ్ర అనారోగ్యంతో గాంధీ ఆస్పత్రిలో చేరారు. అతనికి సర్జరీ చేసేందుకు ఆర్థోపెడిక్ విభాగానికి చెందిన డాక్టర్ రూ. 10 వేలు డిమాండ్ చేశారని, తప్పనిసరి పరిస్థితిలో రోగి గూగుల్ పే ద్వారా చెల్లించినట్లు రోగి భార్య సూపరింటెండెంట్‌కు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన సూపరింటెండెంట్ ప్రొ. రాజారావు సంఘటనపై విచారణ జరిపేందుకు నలుగురు హెచ్‌ఓడీలతో స్పెషల్ కమిటీని నియమించారు. నిజానిజాలు నిగ్గుతేలిన తరువాత సర్జరీ చేసేందుకు డబ్బులు డిమాండ్ చేసి వసూలు చేసిన వైద్యుడిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో తెలియాల్సి ఉంది.

గతంలోనూ గాంధీ ఆస్పత్రి పాలనా విభాగంలో విధులు నిర్వహించే ఓ వ్యక్తిపై పలు ఆరోపణలు వచ్చాయి. అప్పట్లో జరిగిన సంఘటనలు గాంధీ ఆస్పత్రి పరువును బజారున పెట్టాయి. పాలనా విభాగంలో ఒకవ్యక్తి ప్రతీ పనిలో ఆయన హవా నడవాల్సిందేనని మొండిగా వ్యవహరించేవాడని ఆరోపణలు వినిపించాయి. పలు వ్యవహారాలకు సంబంధించిన కాంట్రాక్టర్‌లు ఆయన చెప్పిన పనులు చేయడంతో పాటు చెప్పుచేతల్లోనే కొనసాగాలని మొండిగా వ్యవహరించాడు. ఆయన మాట వినని ముగ్గురు కాంట్రాక్టులను తప్పించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఒక్కో కాంట్రాక్టర్ వద్ద దాదాపు వంద మందికి పైగా పారిశుధ్య కార్మికులు, సెక్యూరిటీ గార్డులు, ఆయాలు, నర్సులు, పేషెంట్ కేర్ వార్డుబాయ్‌లు ఉంటారు. ఇందులో కొందరిని తొలగించడంతో అప్పట్లో కార్మికులు ఆందోళన కూడా చేపట్టారు. ఇలాంటి సంఘటనలు గాంధీ ఆస్పత్రి ప్రతిష్టను దిగజారుస్తున్నాయి. ఎంతో అద్భుతమైన వైద్య సేవలు అందిస్తున్న గాంధీ ఆస్పత్రిలో కొందరి వ్యవహారం వల్ల వైద్య బృందంపైనే నమ్మకాలు పోయే పరిస్థితి నెలకొంటుంది.

ఉన్నతాధికారులను ఒప్పించి వైద్య పరికాలు, ఇతర అభివృద్ధి పనుల్లో ఎంతో అంకిత భావంతో విధులు నిర్వహిస్తున్న గాంధీ ఆస్పత్రి సూపరింటెండెంట్ రాజారావు గాంధీ ఆస్పత్రి శవమై ఇంటికి చేరుతారనే ఆరోపణల నుంచి ఎలాంటి కఠినమైన రోగాలనైనా తగ్గించి గాంధీ ఆస్పత్రి ఇంటికి పంపుతుందన్న నమ్మకాన్ని పెంచుతున్నారు. ఇలాంటి పరిస్థితిలో కొందరి వ్యవహార తీరు ఆస్పత్రి ప్రతిష్టను దెబ్బతీస్తున్నాయి.

# హక్కుల సాధనకు బిసిలు మరో ఉద్యమం చేయాల్సిందే

**రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు**




మాట్లాడుతున్న రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** బీసీలందరూ ఏకమై చైతన్యవంతంగా ముందుకు వెళ్లి హక్కుల కోసం, రాజ్యాధికారం కోసం మరో ఉద్యమం చేయవలసిందేనని రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ టి. చిరంజీవులు అన్నారు. సోమాజీగుడా ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం జరిగిన బీసీ కుల బాంధవుల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిధిగా హాజరైన ఆయన ఈ సందర్భంగా ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు రాజ్యాధికారం అనుభవించేందుకు అవకాశం ఉందన్నారు. అగ్రవర్ణాల ఆధిపత్య పోరు కారణంగా రోజు రోజుకూ చట్ట సభల్లో తగ్గుతోందే తప్ప పెరగటం లేదని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలు రానున్న నేపధ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన చేసి బీసీల రిజర్వేషన్ల సంఖ్య పెంచి గనుక ఎన్నికలకు వెళ్తే తప్ప బీసీలకు సరైన న్యాయం జరగదని అభిప్రాయపడ్డారు. బీసీలందరూ ఏకమై రాజ్యాధికార దిశగా అడుగులు వేయకుంటే తామందరి భవిష్యత్తు ప్రశ్నార్ధకంగా మారుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న బీసీ నవసమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యారావు మాట్లాడుతూ ప్రతి నెలలోనూ చివరి ఆదివారం బీసీ కుల సమ్మేళన కార్యక్రమం జరుగుతుందని స్పష్టం చేశారు. రేపు జరగనున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కుల గణన జరిపిన తరువాతే ఎన్నికలు నిర్వహించాలని, లేని పక్షంలో అన్ని కుల సంఘాల నాయకులతోనూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘ నాయకులతో పాటు బీసీ సమాజ్ యువజన విభాగం అధ్యక్షులు పెద్ద బుద్ధుల సతీష్ సాగర్, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు ఎం.శ్రీనివాస్, మహిళా నాయకురాలు శ్రీమతి పాతకోటి ఉమ తదితరులు పాల్గొని బీసీల తరఫున మద్దతు తెలియజేశారు.

## మల్లాపూర్‌లో పిడుగు పాటుకు పిట్టగోడ ధ్వంసం

**సరూర్‌నగర్, మే 26 ప్రభాతవార్త:** హైదరాబాద్ నగర శివార్లలోని బాలాపూర్ సమీపంలోనున్న మల్లాపూర్‌లో పిడుగు పడింది. గ్రామంలోని బొడ్రాయి వద్దనున్న ఓ ఇంటి పెంట్ హౌస్ పిట్టగోడపై పిడుగు పడడంతో కొంతమేరకు ధ్వంసమైంది. ఆకాశం మేఘావృతమై ఈదురు గాలులు వీస్తున్న వేళ ఒక్కసారిగా భారీ శబ్దం రావడంతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. అయితే పిడుగు పడిందని ఆ తర్వాత తెలుసుకున్నారు. పిడుగు పాటు పిట్టగోడ ధ్వంసం తప్ప ప్రాణ, ఆస్తి నష్టం గానీ జరగలేదు.

## విద్యుదాఘాతంతో బాలుడి మృతి

**బేగంపేట మే 26,ప్రభాతవార్త :** విద్యుదాఘాతానికి గురై ఓ బాలుడు మృతి చెందిన సంఘటన ఎస్సార్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి కథనం ప్రకారం... సికింద్రాబాద్ అడ్డగుట్ట తుకారాంగేట్ చంద్రశేఖర్‌నగర్ కు చెందిన భార్యాభర్తలు జీ.సుధాకర్ సునీతలు ఉపాధి కోసం కార్మికులుగా పనిచేస్తున్నారు. వీరికి పూజిత(19), శివకుమార్ (16) అనే ఇద్దరు సంతానం ఉన్నారు. భార్యాభర్తలు ఇద్దరూ స్వగ్రామానికి వెళ్లడంతో ఇంట్లో శివకుమార్ ఉన్నాడు. వారికి దగ్గరి బంధువు శివరాత్రి శ్రీను శనివారం రాత్రి అమీర్‌పేట మైత్రీవనం వద్ద హెచ్‌ఎండీఏ వద్ద పనుల కోసం తీసుకుని వచ్చాడు. రాత్రి గం 11.30నిల ప్రాంతంలో మైత్రీవనం ఆవరణలో మొక్కలు నాటడం కోసం ట్రాక్టర్‌తో డిగ్గింగ్ పనులు చేస్తుండగా భూమిలో ఉన్న విద్యుత్ కేబుల్ తగలడంతో విద్యుదాఘాతం జరిగి శివకుమార్ కుప్పకూలిపోయాడు. వెంటనే బాలుడిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ విషయం తెల్సుకున్న అతని తల్లి దండ్రులు ,బంధువులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని కుమారుడి మృతి పట్ల ఆందోళనకు దిగారు. మృతుడి తల్లి సునీత ఫిర్యాదు మేరకు సంఘటనలో బాలుడిని పనిలోకి తీసుకు వచ్చిన బంధువు శివరాత్రి శ్రీను తో పాటు కాంట్రాక్టర్ మహబూబ్ పాషా,సూపర్ వైజర్ ఖదీర్ పాషాలపై పలు సెక్షన్లతో పాటు బాలకార్మిక చట్టం కింద కేసు నమోదు చేసారు.



ప్రదీప్‌ను సత్కరించిన దృశ్యం

## తెలుగువారి ఆస్తి అన్నమాచార్యులు

-ప్రముఖ సినీనటుడు ప్రదీప్

**చిక్కడపల్లి, మే 26 ప్రభాతవార్త:** తెలుగువారి ఆస్తి అన్నమాచార్యులు అని ప్రముఖ సినీనటులు కె.వి.ప్రదీప్ అన్నారు. శ్రీసాయి శృతి మ్యూజిక్ అకాడమి ఆధ్వర్యంలో శ్రీమాన్ తాళ్లపాక అన్నమాచార్యుల వారి 616వ జయంతిని పురస్కరించుకుని ఆలిండియా రేడియో, దూరదర్శన్ కళాకారులు గౌరీభట్ల లక్ష్మణ మూర్తి నేతృత్వంలో 100మందికిపైగా గాయనీ గాయకులు అన్నమయ్యకీర్తనలను అద్భుతంగా గానం చేశారు. ఈ కార్యక్రమంలో సాఫ్ట్‌స్కిల్స్ ట్రైనర్ డాక్టర్ సరస్వతి ప్రదీప్, ప్రముఖనర్తకి ఆశ్రిత వేముగంటి నండూరి, సంగీత దర్శకులు డాక్టర్ జోశ్యభట్ల, అకాడమి డైరెక్టర్ వసుధామూర్తి, ఈవెంట్ మేనేజర్స్ నందిని, యామిని పాల్గొన్నారు. పదకవితా పితామహుడు తాళ్లపాక అన్నమాచార్యులు 32వేల సంకీర్తనలను రచించి వేంకటేశ్వరస్వామికి అర్పించారన్నారు. భగవంతుడికి దగ్గర అవడంవల్లే వేల కీర్తనలను రచించడం సాధ్యమైందన్నారు. అన్నమయ్య కీర్తనలపై నృత్యరూపకల్పన చేసి ప్రదర్శించిన శాలిని, హర్షిణి(టీం అహర్షిత) ప్రతిభను కొనియాడారు. సాంప్రదాయం పరిఢవిల్లాలంటే అన్నమాచార్యుల వారి కీర్తనలు ఎంతో అవసరమని, అది ఆచరణలో పెట్టినందుకు అకాడమి డైరెక్టర్ వసుధామూర్తి అభినందనీయురాలని వక్తలు పేర్కొన్నారు. ఇదే సభలో హరీష్ భాగవతుల స్క్రిబల్ ఆర్ట్‌తో వేసిన అన్నమయ్య చిత్రాన్ని ఆవిష్కరించారు.

# సందర్శకులతో కిక్కిరిసిన పాతబస్తీలోని పర్యాటక కేంద్రాలు



జూ పార్కులో సందర్శకులు సందడి

**చార్మినార్, మే 26 ప్రభాతవార్త :** విద్యా సంస్థలకు వేసవి సెలవులు కావటంతో పాతబస్తీలోని పర్యాటక రంగ స్థలాలు సందర్శకులతో కిక్కిరిసి పోతున్నాయి. చార్మినార్, చౌమహల్లా ప్యాలెస్, సాలార్‌జంగ్ మ్యూజియం, నిజాం మ్యూజియం, హైదరాబాద్ పాతబస్తీ బహదూర్‌పుర శివారులో ఉన్న నెహ్రూ జూలాజికల్ పార్కులు కొద్ది రోజుల నుంచి పర్యాటకులతో కళకళలాడుతున్నాయి. ఎండలు మండుతున్నప్పటికి సందర్శకులు ఎంతో ఉత్సాహంతో పర్యాటకరంగ స్థలాలను తిలకించడానికి తరలి వస్తున్నారు. దీంతో చార్మినార్, చౌమహల్లా ప్యాలెస్, జూపార్కు ప్రాంతాలు రద్దీగా ఉంటున్నాయి. గత ఆదివారం 26,500 మంది సందర్శకులు నెహ్రూ జూలాజికల్ పార్కును తిలకించారు. కాగా 26వ తేదీ ఆదివారం వేలాది మంది పర్యాటకుల జూపార్కును చూడటానికి తరలి రావటంతో జూపార్కు పరిసర ప్రాంతాలు కిక్కిరిసిపోయాయి. ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు జూపార్కు పర్యాటకులతో రద్దీగా కనిపించింది. ఆదివారం 30,361 మంది సందర్శకులు జూపార్కును తిలకించటానికి వచ్చారని జూపార్కు అధికారులు వెల్లడించారు. జూపార్కులోని జంతువులను సందర్శకులు ఎంతో ఆసక్తితో తిలకించారు. పాతబస్తీ నయాపూల్ వద్ద ఉన్న సాలార్‌జంగ్ మ్యూజియంను జంట నగరాలతో పాటు దేశంలోని పలు ప్రాంతాలకు చెందిన పర్యాటకుల సందర్శిస్తున్నారు. సాలార్‌జంగ్ మ్యూజియంలో ఉన్న అద్భుతమైన కళాఖండాలను తలికించిన సందర్శకులు ఎంతో అనుభూతికి లోనవుతున్నారు. చారిత్రక చార్మినార్ కట్టడాన్ని ఆదివారం వివిద ప్రాంతాలకు చెందిన సందర్శకులు చాడటానికి వచ్చారు. చార్మినార్ మొదటి అంతస్థు నుంచి పర్యాటకులు ఎంతో అద్భుతమైన చార్మినార్ కట్టడాన్ని మక్కువతో తిలకిస్తున్నారు. అదేవిధంగా చార్మినార్‌కు దగ్గరలోఉన్న చౌమహల్లా ప్యాలెస్,పురానీహవేలీలోని నిజాం మ్యూజియంలు సైతం పర్యాటకులతో కళకళ లాడుతున్నాయి.

## గురుకులాల్లో బదలీలు చేపట్టాలి

**ఎల్‌బినగర్, మే 26 ప్రభాతవార్త:** ఎల్‌బినగర్‌లోని టిగారియా సంఘం కార్యాలయంలో ఆదివారం గురుకుల జెఏసి సమావేశం నిర్వహించారు. సమావేశానికి సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, మైనార్టీ, జనరల్ గురుకులాల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు. సమావేశంలో పలు తీర్మానాలు చేశారు. గురుకులాలన్నింటికి కామన్ అడ్మినిస్ట్రేషన్ కోసం ప్రత్యేకంగా గురుకుల డైరెక్టరేట్‌ను ఏర్పాటు చేయాలని, ప్రజాభవన్‌లో గురుకుల ఉపాధ్యాయులు ఫిబ్రవరిలో ఆందోళన చేసిన సమయంలో జెఏసికి ఇచ్చిన హామీ మేరకు పాఠశాలలు పున:ప్రారంభం కావడానికి ముందే జిఓ 317 బదిలీలు పూర్తి చేసి ప్రమోషన్స్ ఇవ్వాలని, సాధారణ బదిలీలు పూర్తి చేసిన తర్వాతే నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులకు పోస్టింగ్స్ ఇవ్వాలని, పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా విధ్యార్థుల డైట్ ఛార్జీలను పాఠశాలలు ప్రారంభించడానికి ముందే పెంచాలని, గురుకుల ఉపాధ్యాయులకు నైట్ స్టేను తొలగించాలని, రాబోయే పిఆర్‌సిలో గురుకుల ఉపాధ్యాయులకు ప్రత్యేక వేతన స్కేలు, స్పెషల్ టీచర్స్‌కు టిజిటికి సమానమైన స్కేలు వర్తింప చేయాలని, అన్ని గురుకులాల్లో వార్డెన్ పోస్టులు భర్తీ చేసి ఉపాధ్యాయులను డిప్యూటీ వార్డెన్ బాధ్యతల నుంచి విముక్తి చేయాలని, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల టైమింగ్స్‌ను గురుకుల డిగ్రీ కళాశాలలకు వర్తింప చేయాలని, అన్ని గురుకులాలకు ఒకే రకమైన స్టాఫ్ ప్యాటర్న్ ఉండేలా ప్రభుత్వం ఉత్వర్వులు జారీ చేయాలని, బిసి గురుకుల పాఠశాలల టైమ్‌ను 9 గంటలకు మార్చాలని సమావేశంలో తీర్మానం చేశారు. గురుకులాల సంఖ్యను పెంచినప్పటికీ సరైన సదుపాయాలు కల్పించక పోవడం వల్ల ఉపాధ్యాయులు, విధ్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఈ సమావేశంలో అధ్యక్షులు మామిడి నారాయణ, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎ.మధుసూధన్, అసోసియేట్ ప్రెసిడెంట్ ఎం.రామకృష్ణయ్య, సంక్షేమ గురుకుల ప్రతినిధులు నర్సింహులు గౌడ్, కె.జనార్ధన్, బి.బిక్షం, గిరిజన గురుకుల ప్రతినిధులు పిఎస్ కమలాకర్, తెలంగాణ గురుకుల ప్రతినిధులు డాక్టర్ అజయ్ కుమార్, పిడిపిటి అసోసియేషన్ ప్రతినిధి ఆర్.లాలు, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ మ్యూజిక్ అసోసియేషన్ ప్రతినిధులు ఎ.వేదాంతచారి, బి.కౌముది, జి.రజని, ఎస్‌సి గురుకుల ప్రిన్సిపాల్ సంఘం ప్రతినిధులు ఎస్.దానం, ఎస్.దయాకర్, మైనార్టీ గురుకుల సొసైటీ ప్రతినిధి ఎం.కృష్ణ పాల్గొన్నారు.

# సీటు.. మహా రేటు !

* ఇంజనీరింగ్ కాలేజీల అడ్డగోలు దందా
* ఒక్కో సీటుకు రూ.12-25 లక్షలపైనే
* కన్వీనర్ కోటా వర్తించని విద్యార్థులకు గాలం
* ప్రైవేటు కన్సల్టెన్సీల ఫోన్ల తాకిడి
* టాప్ టెన్ సీట్ల హామీ.. సీట్ల రిజర్వేషన్
* కౌన్సిలంగ్‌కంటేముందే బాహాటంగా వసూలు



**హైదరాబాద్, 26 ప్రభాతవార్త** కౌన్సిలింగ్ కంటే ముందే ఇంజనీరింగ్ కాలేజీల సీట్ల దందా జోరందుకుంది. ప్రైవేటు ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీల మధ్యవర్తిత్వంతో సీట్ల రిజర్వేషన్ ప్రక్రియకు తెరలేచింది. కన్వీనర్ కోటా కటాఫ్ కంటే అధిక ర్యాంకులు సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు సీట్ల టెన్షన్ పట్టుకుంది. ఇదే అంశం ఇంజనీరింగ్ కాలేజీలకు కాసులు కురిపిస్తోంది. కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభం కాకముందే పేరొందిన ప్రైవేట్ ఇంజీనిరంగ్ కాలేజీలు నిబంధనలు గాలికొదిలి సీట్ల ప్రక్రియకు శ్రీకారం చుట్టాయి. దీంతో కన్వీనర్ కోటా వర్తించని విద్యార్థుల తల్లిదండ్రులకు కన్సల్టెన్సీల ఫోన్లతాకిడి అధికమైంది. టాప్‌టెన్..టాప్‌ట్వంటీ అంటూ కాలేజీల్లో సీట్లు ఇప్పిస్తామని గాలం వేస్తున్నాయి. ఏకంగా కాలేజీలకు తీసుకెళ్లి సీట్లు రిజర్వ్ చేయించడం బహిరంగ రహస్యంగా తయారైంది. కోర్సుల ఆధారంగా సగటున ఒక్కో సీటుకు రూ. 12 లక్షలు, 25లక్షల వరకు పలుకుతోంది. కొన్ని కాలేజీలు డొనేషన్ల పేరుతో భారీగా వసూళ్లకు సైతం దిగాయి. సీటు రిజర్వేషన్ చేసుకొని మరో 20 రోజుల్లో మొదటి సంవత్సరం ఫీజు చెల్లిస్తే సీటు ఇస్తామని స్పష్టం చేస్తుండగా, ఇంకొన్ని కాలేజీలు మాత్రం మొత్తం ఒకేసారి నగదు రూపంలో చెల్లిస్తేనే సీటు, విడతలవారీగా చెల్లిస్తే ఆ డొనేషన్ పెరుగుతుందని తేల్చి చెబుతున్నాయి. అందులో సైతం కేవలం నగదు రూపంలోనే చెల్లించాలని, ఆన్‌లైన్ చెల్లింపులను నిరాకరిస్తున్నాయి. సీటు అంశం మాట్లాడేటప్పుడు మాత్రం యాజమాన్యాలు జాగ్రత్తపడుతున్నాయి. సదరు పేరెంట్స్ మొబైల్ ఫోన్లను సెక్యూరిటీలో పెట్టి లోపలికి వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నాయి. బేరసారాలు ముగియగానే తక్షణమే రూ. 50 వేలు చెల్లించి రిజర్వేషన్ చేసుకునే విధంగా ఒత్తిళ్లు తీసుకొస్తున్నట్లు తెలుస్తోంది.

**మూడు విడతలుగా కౌన్సిలంగ్...**

ఇంజనీరింగ్ ప్రవేశాల కౌన్సిలింగ్ షెడ్యూల్ విడుదలైంది. ఇంజనీరింగ్ ప్రవేశాల కోసం జూన్ 30 నుంచి ఆగస్టు 5 వరకు మూడు విడతల్లో కౌన్సిలంగ్ జరగనున్నది. తొలి విడత కౌన్సిలింగ్ జూన్ 30–జులై 12 వరకు, రెండో విడత జులై 19–జులై 24వరకు, తుదివిడత కౌన్సిలింగ్ జులై 30 నుంచి ఆగస్టు 5 వరకు కొనసాగుతుంది. మూడు విడతల అనంతరం ప్రైవేట్ కాలేజీల్లో స్పాట్ అడ్మిషన్ల మార్గదర్శకాలను విడుదలవుతాయి.

**గతంలోనూ..**

ఇంజనీరింగ్ కాలేజీల్లో మెరిట్‌కు పాతర వేస్తుండగా.. సీట్లు అంగడి సరుకుగా మారాయి. వేలం మాదిరి రోజు రోజుకూ డిమాండ్ పెంచి మరీ డొనేషన్ల వసూలు చేస్తున్నాయి. బ్రాంచీలను బట్టి సొమ్ము చేసుకుంటున్నాయి. గతంలో సైతం మెరిట్ కాదు కదా.. అసలు జేఈఈ, ర్యాంకు, ఎంసెట్ రాయనివారికి కూడా సీట్లు లభించాయి. ప్రస్తుతం సైతం అదే పునరావృతం కాబోతోంది. టాప్ కాలేజీల్లోనే ఈ అడ్డగోలు దందా ఉండగా మిగతా కాలేజీల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు.

**పెరిగిన డిమాండ్...**

ప్రైవేట్ ఇంజీనిరంగ్ కాలేజీలు మెకానికల్, సివిల్ విభాగాల్లో సీట్లు తగ్గించుకుని, కంప్యూటర్ సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, డేటాసైన్స్ కోర్సుల సీట్లు పెంచుకున్నాయి. ఆ సీట్లకున్న డిమాండ్‌ను సొమ్ము చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయి. తమ పిల్లలతో ఎలాగైనా కంప్యూటర్ సైన్స్ సంబంధిత కోర్సు చేయించాలని తల్లిదండ్రుల ఆశలు కాలేజీలకు కాసుల పంట పండిస్తోంది.

**ముందుగానే 'బి' కేటరిగి సీట్లు...**

జేఎన్టీయూ పరిధిలోనే 149 కాలేజీలుండగా ప్రైవేట్ కాలేజీల్లో 70శాతం సీట్లు కన్వీనర్ కోటా ('ఎ' కేటగిరీ) ద్వారా.. మిగిలిన 30శాతం సీట్లు మేనేజ్‌మెంట్ కోటా ('బి' కేటగిరీ)లో ద్వారా భర్తీ చేసుకోవాల్సి ఉంటుంది. కన్వీనర్ కోటా పూర్తయిన తర్వాత మేనేజ్‌మెంట్ కోటాను భర్తీ చేయాలి.. కానీ కన్వీనర్ కోటా ప్రక్రియ కంటే ముందే.. మేనేజ్‌మెంట్ కోటా సీట్లు అమ్మకాలపై యాజమాన్యాలు దృష్టి సారించాయి. మేనేజ్‌మెంట్ల సీట్ల భర్తీలో 15శాతంసీట్లను ఎన్నారై/ఎన్నారై స్పాన్సర్డ్ కోటాలో కేటాయించాలి. మరో 15శాతం సీట్ల భర్తీలో జేఈఈ మెయిన్ ర్యాంకర్లకు మొదటి ప్రాధాన్యం. ఎంసెట్ ర్యాంకర్లకు రెండో ప్రాధాన్యం ఇవ్వాలి. ఎవరూ లేకుంటే ఇంటర్మీడియట్ మార్కుల ఆధారంగా సీట్లను కేటాయించాలి. కానీ ఇవేవీ అమలులేకుండా ఇష్టానుసారం ప్రవేశాలకు తెరలేచింది.

## అసంపూర్తి ఎస్‌ఎన్‌డిపి పనులను పూర్తి చేయిస్తా: ఎమ్మెల్యే సబితారెడ్డి



సమస్యలు పరిశీలిస్తూ మురికి కాలువ దాటుతున్న సబితా ఇంద్రారెడ్డి

**సరూర్‌నగర్, మే 26 ప్రభాతవార్త:** జల్‌పల్లి మున్సిపాలిటీలో అసంపూర్తిగా ఉన్న ఎస్‌ఎన్‌డిపి పనులను పూర్తి చేయించడానికి చర్యలు తీసుకుంటానని సా స్థానిక మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి స్పష్టం చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని నబీల్ కాలనీలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రూ.4 కోట్ల వ్యయంతో చేపట్టి ప్రారంభించిన ఎస్‌ఎన్‌డిపి పనులు కాంట్రాక్టర్ల వల్ల పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయని స్థానికులు దృష్టికి తేవడంతో స్పందించిన సబితారెడ్డి ఆదివారం స్థానికంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె అసంపూర్తి నాలా పనులను, ఆ కాలనీలో డ్రైనేజీ సమస్యలను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వరద ముంపు సమస్యలు, డ్రైనేజీ ఇబ్బందులను తీర్చడానికి ఎస్‌ఎన్‌డిపి నాలాల నిర్మాణపు పనులు చేపట్టామనీ అయితే ఈ పనులు పూర్తి చేయకుండా అర్ధాంతరంగా నిలిపి వేయడం వల్ల ఇబ్బందులు వస్తాయని ఆమె తెలిపారు. ఈ నేపథ్యంలో పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. పనుల్లో నాణ్యత ఉండే విధంగా చూడాలని ఆమె సూచించారు. అదే విధంగా రెండవ విడత కింద ఎస్‌ఎన్‌డిపి నాలా పనులను త్వరలో ప్రారంభిస్తామని సబితారెడ్డి వెల్లడించారు. కాగా నబీల్ కాలనీలో పర్యటించిన ఆమె కాలనీ వాసుల సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరిస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ అబ్దుల్లా సాది, కౌన్సిలర్ అహ్మద్ కసాది, ఖైసర్ బామ్, హుస్సేన్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# నగరంలో ఈదురు గాలులతో కూడిన వర్షం

**మరో మూడురోజులపాటు వర్షాలు**



హయత్‌నగర్‌లోని ఓ దుకాణంలోకి వర్షపు నీరు వచ్చిన దృశ్యం

**హైదరాబాద్, మే 26 ప్రభాతవార్త** నగరంలో వాతావరణం ఒక్కసారిగా మారింది. ఆదివారం పలుచోట్ల ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. రెమాల్ తుపాను, ఉపరితల ఆవర్తనంతో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వాన పడింది. హయత్‌నగర్ ప్రాంతంలో రేకులు, గుడిసెలు ఎగిరిపోయాయి. వర్షపు నీరు రోడ్లపై నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వనస్థలిపురం, ఎల్బీనగర్, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట, అబ్దుల్లాపూర్‌మెట్, నాగోల్, కొత్తపేట, కర్మన్‌ఘాట్, చంపాపేట్,మలక్‌పేట, తార్నాక, ఓయూ, మల్కాజ్‌గిరి, ఉప్పల్, అంబర్‌పేట, బంజారా హిల్స్‌లో వర్షం పడింది. వనస్థలిపురంలో గాలి వాన బీభత్సం సృష్టించింది. గణేష్ దేవాలయం ప్రాంగణంలోని భారీ మర్రి చెట్టు రోడ్డుపై పడటంతో పలుకార్లు ధ్వంసం అయ్యాయి. భారీ ఈదురు గాలులకు పలు కాలనీలు, పార్కుల్లో చెట్లు విరిగి పడ్డాయి. ఎన్జీవోస్ కాలనీ ప్రధాన రహదారిపై, రైతుబజార్ సమీపంలో పార్కు వద్ద భారీ చెట్లు నేలకొరిగాయి.

జిహెచ్ఎంసి సిబ్బంది చేరుకుని రహదారిపై పడిన చెట్లను తొలగించారు. భారీ ఈదురుగాలులతో విద్యుత్ సరఫరాకు అంతరాయ మేర్పడింది. కాగా, వచ్చే మూడు రోజులు వర్షాలు ఉన్నాయని వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఈ క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిహెచ్ ఎంసి అధికారులు కూడా సూచనలు జారీ చేశారు.





హయత్‌నగర్‌లోని బొమ్మలగుడి రోడ్డు ప్రాంతంలో నేలకూలిన చెట్టు, పక్కన దుకాణంపై చెట్టుకూలిన దృశ్యం